కరీంనగర్ వార్త
శుక్రవారం 10, ఫిబ్రవరి 2023 16 పేజీలు

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



2లో..





2 లో..

### 317 జీవో ఉపాధ్యాయులకు..

# ఉపశమనం

- కోర్టు ఆదేశాలతో బదిలీలకు గ్రీన్‌సిగ్నల్
- 25 వేల మంది ఉపాధ్యాయులకు కలగనున్న ప్రయోజనం
- 12 నుండి దరఖాస్తుల స్వీకరణ

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు దరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది.



### ప్రభుత్వ కళాశాల మైదానాన్ని సైతం వదలని

# కబ్జా కోరులు



2 లో..

- ఖాళీ స్థలం కనపడితే హాంఫట్
- నాడు రోడ్డు, నేడు ఖాళీ స్థలం
- జమ్మికుంటలో కబ్జాలకు హద్దు అదుపు లేదు
- చోద్యం చూస్తున్న అధికారులు, నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో చెలరేగిపోతున్న భూ కబ్జాదారులు ఖాళీ స్థలం కనబడితే చాలు రాత్రికి రాత్రే కబ్జా చేసి హద్దులు పాతుతున్నారు. అడిగే వారే లేక అడిగిన వారిని బెదిరిస్తూ యథేచ్ఛగా రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో భూములకు రెక్కలు రావడంతో ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ వెంటనే భూ కబ్జాదారులు అక్కడ వాలుతున్నారు. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళిన జమ్మికుంట ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ, పిజీ కళాశాల స్థలాన్ని కబ్జాదారులు బిస్కెట్ ముక్కలాగ తల కొంచెం పంచుకుని తింటున్నారు. అక్రమించుకుని అర్ధరాత్రి రోడ్డు వేసుకున్న పట్టించుకున్న నాయకుడు లేరు, అధికారులు లేరు.



### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే

## ఉపాధ్యాయుల బాధ్యత

- రెడ్ క్రాస్ సొసైటీలో చేరడం ఒక సామాజిక బాధ్యత
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తరగతి గదిలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అన్నారు. 2లో..

### సమిష్టి కృషితో మహాశివరాత్రి జాతరను

# సక్సెస్ చేద్దాం

- వేములవాడలో ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర
- సాధారణ భక్తులే కేంద్రంగా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతిపెద్ద మహాశివరాత్రి జాతరను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమిష్టిగా సక్సెస్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సాధారణ భక్తులే కేంద్రంగా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. వేములవాడలో ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర జరగనున్న నేపథ్యంలో జాతర ఏర్పాట్లపై గురువారం వేములవాడ ఆలయ ఓపెన్ స్లాబ్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.



16వ పేజీలో...

# 317 జీవోతో ఉపాధ్యాయులకు ఉపశమనం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో 317 జీవో కారణంగా ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా సీనియారిటీ తక్కువగా ఉన్న ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. కొంత కాలంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఇబ్బందులకు గురయ్యారు. సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరగగా జూనియర్ ఉపాధ్యాయులు మాత్రం నష్టపోయారు. సదరు జీవోను అమలు చేయవద్దని గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం వెంటనే జీవో అమలు చేయడంతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాక తప్పలేదు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2021, డిసెంబర్ 6న 317 జీవో అమలుకు శ్రీకారం చుట్టింది. స్థానికత ఆధారంగానే ఉద్యోగాల కేటాయింపు జరగాలని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకోవడంతో జూనియర్లకు నష్టం జరిగిందని ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బదిలీ అయిన ప్రదేశాలకు వెళ్లి జాయిన్ అయ్యారు. 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు ధరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు ధరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది. ఈ నెల 12 నుండి 14 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ అవకాశం చేయి దాటితే తిరిగి బదిలీలు ఎప్పుడు జరుగుతాయోనని ఆందోళన చెందారు. కోర్టు ఆదేశాలతో తమకు న్యాయం జరిగిందని వారంటున్నారు. అంతే కాకుండా 317 జీవో ప్రకారం బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు గతంలో పనిచేసిన సర్వీస్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు బదిలీల మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. గతంలో పనిచేసిన ఉమ్మడి జిల్లాల్లోని సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకునే అవకాశం కలగడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో బదిలీల ప్రక్రియకు అదనంగా మరో వారం రోజులు పట్టే అవకాశం ఉంది. జనవరి 27 నుండి బదిలీలకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సీనియారిటీ జాబితాలను కూడా సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా ధరఖాస్తులు చేసుకునే షెడ్యూల్ ఈ నెల 14 వరకు ఇవ్వడంతో తిరిగి అధికారులు ధరఖాస్తులు స్వీకరించే పనుల్లో నిమగ్నమయ్యారు. జీరో సర్వీస్ నిబంధన పరిగణనలోకి తీసుకోవడం లేదు. కోర్టు ఆదేశాలను పాటిసూ ్త ర జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీల్లో అవకాశం కల్పిస్తున్నారు. మార్చి 14 నాటికి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికారులు షెడ్యూల్‌ను రూపొందించారు. బదిలీ, పదోన్నతులు పొందిన వారు ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినం రోజున రిలీవ్ అయి బదిలీ అయిన స్థానాల్లో జాయిన్ కావాల్సి ఉంటుంది.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రభుత్వం పేదల ఆరోగ్య చికిత్సలపై మెరుగైన వైద్యానికి కృషి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ బాషా**

మొదటి పేజీ తరువాయి...



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకొని వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.కలెక్టర్ యాస్మిన్ భాష గురువారం ఆకస్మిక తనిఖీ మాతా శిశు హాస్పిటల్,ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేసి రోగులందర్నీ పలకరించి వారి బాగోగులు తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ యాస్మిన్ బాషా వైద్యం ఎట్లా అందుతుందో అంతే కాకుండా అటెండెన్స్ తనిఖీ చేసి విధి నిర్వహణలో డాక్టర్ల పనితీరు,స్టాఫ్ ఎలా సేవలందిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టతర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కొరకు ఎంతో మెరుగైన వైద్యం అందిస్తుందని ప్రజలు గవర్నమెంట్ హాస్పిటల్‌లను వినియోగించుకోవాలని డాక్టర్లు మెరుగైన వైద్యం అందించాలని రోగులు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకొని ఆర్థికంగా హాస్తపోవద్దని ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల చిక్సితలకై వైద్యులు ఏర్పాటు చేయడంతో పాటు పరికరాలను మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్,డిఎంఎన్‌హెచ్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల బాధ్యత

మొదటి పేజీ తరువాయి...

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో చేరడం ఒక సామాజిక బాధ్యత రక్తదానం మహాదానం అని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.జిల్లా కేంద్రంలో పిఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పిఆర్టీయు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రక్తదానం ఆవశ్వకత,సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర,సామాజికపరంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో చేయాల్సిన కృషి,తదితర అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా విరుపాక్షి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ చైర్‌పర్సన్‌గా యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో అన్ని వర్గాల వారిని చేర్చడంలో ఉపాధ్యాయ వర్గాలు సహకరించాలని ఆమె కోరారు.అంతకుముందు ధరూర్ క్యాంపులోని పిఆర్డీయు టిఎస్ కార్యాలయం ఆవరణలో సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు,జర్నలిస్టు సిరిసిల్ల శ్రీనివాస్,పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినపల్లి ఆనంద్‌రావుతో పాటుగా మంచిర్యాలకు చెందిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డా.హన్మంతరావు,జిల్లాలోని అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ కళాశాల మైదానాన్ని సైతం వదలని కబ్జా కోరులు

మొదటి పేజీ తరువాయి...

ఆ రహదారి అక్రమమని జమ్మికుంట అధికారులకు, ఆర్‌డివోకు, కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు, రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదని, ఆ విషయం మరువక ముందే అదే కళాశాలకు సంబంధించి ఖాళీగా ఉన్న స్థలాన్ని అక్రమించుకుని ఆ స్థలంలో మొరం పోసి మున్సిపల్ పర్మిషన్ కోసం అప్లై చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం అందిరికి తెలిసిందే. అంతే వేగంగా భూ కబ్జాదారులు కూడా పెరుగుతున్నారనేది అక్షర సత్యం. నిజాలు రాస్తే జర్నలిస్టుకు బెదిరింపులు. రాత్రి కబ్జా చేయడం తెల్లారి సెటిల్‌మెంట్ చేయడం ఇంత జరిగిన ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం బాధకరం. ఇదంతా కూడా అధికారుల అండదండలతో నాయకుల కనుసన్నల మధ్య జరుగుతుందనేది నిజమని ప్రజలు చర్చించుకుంటున్నారు. జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ భూములే కాదు ప్రైవేటు భూముల్లో కూడా రియల్ మాఫియా ఆగడాలు రోజురోజుకు పెచ్చుమెరుతున్నాయి. ఎవరికి ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే లేడు. మీడియాలో కథనాలు వస్తే కనీసం స్పందించే అధికారులు లేదు. దీనంతటికి కారణం నాయకుల అండదండలు అక్ర మార్కులకు అండగా నిలుస్తున్నా నాయకులు ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ కళాశాల మైదానాన్ని పూర్తిగా అక్రమించుకుని భవనాలు నిర్మించిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు సర్వే నెంబర్ 647 లో 24 ఎకరాల స్థలం కాలేజీ కళాశాలకుఉండేది. నేడు కబ్జాలు పోను కనీసం 20 ఎకరాలు కూడా ఉంటుందో లేదో తేలియని పరిస్థితి. ఇక్కడ అంగ బలం అర్ధం బలం ఉన్నోళ్ళదే రాజ్యం ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాల నుండి కళాశాల స్థలాన్ని రక్షించాలని స్థానికులు కోరుకుంటున్నారు.





OFFICE OF THE PRINCIPAL, GOVERNMENT DEGREE COLLEGE: JAMMIKUNTA DIST: KARIMNAGAR.

From
The Principal,
Govt. Degree College
Jammikunta,
Dist: Karimnagar.

To
The Municipal Commissioner,
Jammikunta.

GDC JMKT/RC No.98 Dated: 09-02-2023

Sir,

Sub: Requesting to pursue the issue related to the encroachment of College Land - Reg.

*********

Adverting to the subject cited above, I hereby bring to your kind notice that some of the residents of Jammikunta are trying to encroach the college land and we have received information and pictures from the well wishers who are trying to protect the land from encroachment.

Hence I kindly request you to pursue the issue and do justice from such kind of illegal activates.

Thanking you.

Principal
Govt. Degree College
JAMMIKUNTA
Dist: Karimnagar

# సంక్షేమ పథకాల అమలులో అధికారులు జాప్యం చేయవద్దు

**ఆర్జీదారుల ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి**

**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలులో అధికారులు జాప్యం చేయవద్దని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆఫీస్‌లో గురువారం జూమ్ మీటింగ్‌లో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,మీసేవ ధరణి,శాండ్ పెండెంట్స్ ఈ ఆఫీస్,ఎలక్షన్,ఎస్ఎస్ఆర్‌పికేపి,న్యూ జిపి బిల్డింగ్ వర్క్స్ పిహెచ్‌సిసబ్ స్టేషన్ల పెండింగ్ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని,ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని రెవెన్యూ ఇతర శాఖలలో సమస్యలపై ఆర్జీలు పెట్టుకున్న ఆర్జీదారుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని,పరిష్కారం కాని సమస్యలు ఉంటే నాకు తెలియజేయాలని పేర్కొన్నారు.అధికారులు ఏ రోజు పనులు ఆరోజే పూర్తి చేయాలని ఎలాంటి పని అయినా పెండింగ్ పెట్టకూడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఆర్డీవో,ఎల్‌డి ఎం ఏడి మైనింగ్ డిపిఓ, డిఆర్డీవో, డిఎంహెచ్‌వో తాహశీల్దార్ డిఏవో అండ్ కలెక్టర్ సూపర్‌ఇండిన్స్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గసికంటి కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మామిడి లత రాజేశం, గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు హజరయ్యారు. మొదటగా దళితరత్న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో దళితబంధు కోసం 17700 కోట్లు కేటాయించిన సందర్భంగా దళితుల అభ్యున్నతికి కృషి చేసిన శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కృషి ఫలితంగా కొండగట్టు క్షేత్రానికి 100 కోట్లు నిధులు ప్రకటించినందుకు



ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావుకు, వినోద్‌కుమార్‌కు, జిల్లా మంత్రి గంగుల కమలాకర్‌కు, స్థానిక శాసన సభ సభ్యులు సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దళితబంధు పథకం ద్వారా దళితుల జీవితాలలో వెలుగులు చూడ డమే కెసిఆర్ ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్రబడ్జెట్ తెలంగాణాలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేవిధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు పాషా, వార్డు సభ్యులు గసికంటి సోనియా కుమార్, దీకొండ సురేష్, గోపు రమ జితేందర్, చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కమిటి డైరెక్టర్ దీటి మధు, పిఎసిఎస్ డైరెక్టర్ గజ్జల శంకర్, బిఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, దీకొండ రమేష్, ఎలిగేటి మల్లేశం, గ్రామస్తులు దీకొండ శంకర్, రామస్వామి, చంద్రయ్య, ఎండి హుస్సేన్, లచ్చయ్య, సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులు చేయాలని ఆదేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



పెద్దరుపల్లి నుంచి పోరండ్ల కాలువ నిర్మాణం ప్రారంభించాలని ఎస్ఆర్ఎస్‌పి డిఈ సదయ్య కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కాలువ పనులు చేయకపోవడంతో పోరండ్ల పరిధిలోని పంటలకు నీరందని పరిస్థితి నెలకొంది. అవార్డు అయిన పని చేయాలని పలుమార్లు గ్రామ సర్పంచ్ రెడ్డి త్రివేణి కాంట్రాక్టర్ ను కోరారు. కానీ స్పందించకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే కాలువ పనులు ప్రారంభించాలని ఎస్ఆర్ఎస్‌పి అధికారులకు సూచించారు. ఈ మేరకు డిఈ కాంట్రాక్టర్ ను పిలిపించి అవార్డు ఆయన వరకు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు సింగిరెడ్డి కిషన్ రెడ్డి, రైతులు నర్సింహా రెడ్డి సింగిరెడ్డి, గడ్డం రాజు తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీల మేరకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-అసెంబ్లీ హాల్లో మంత్రులకు వినతి పత్రం అందజేసిన రెడ్డి సంఘాల జేఏసీ నాయకులు**

మానకొండూర్, ప్రభాతవార్త :



గత అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చిన, హుజురాబాద్ ఉప ఎన్నికలలో చేసిన వాగ్దానాలకనుగుణంగా రెడ్డి సామాజిక వర్గాల పేదల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి చట్టబద్దతో కూడిన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అసెంబ్లీ హాల్‌లో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేసి విన్నవించినట్లు ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. అందుకు మంత్రులు సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్‌తో చర్చించి త్వరలో అధికారికంగా ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్య వేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంక్షేమ సంఘాల రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, గోపు జైపాల్‌రెడ్డి, ఏనుగు సంతోష్‌రెడ్డి, పిట్టా శ్రీనివాస్‌రెడ్డి, నవల్గా సత్యనారాయణరెడ్డి, బుట్టం మాధవరెడ్డి, చందుపట్ల నర్సింహ్మారెడ్డి, జక్కిరెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

**-అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన**
**-గంట సేపు రోడ్డు పై బైఠాయింపు**
**-రాకపోకలకు ఆటంకం**

కోనరావుపేట,ప్రభాతవార్త



కాలేజీ,స్కూల్ సమయంలో విద్యార్థులకు బస్సులు నడపాలని విద్యార్థులు రోడ్డెక్కారు. గురువారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో విద్యార్థులు రోడ్డు పై బైఠాయించి, ధర్నాకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ కాలేజ్ ముగిసిన తర్వాత ఐదు గంటల సమయానికి బస్సు సౌకర్యం లేక ఆరున్నర ప్రాంతంలో బస్సులు వస్తే విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారు. అదేవిధంగా వట్టిమల్లకు బస్సు లేక అక్కడి విద్యార్థులు అంతా కలిసి రూ.2 వేలు వెచ్చించుకొని ప్రైవేట్ వాహనంలో వస్తుందన్నారు. అదేవిధంగా ఉదయం 8.30 గంటల వట్టిమల్ల బస్సు, మరిమడ్లకు బస్సును వేయాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 4.45 గంటలకు మరిమడ్ల, వట్టిమల్లకు బస్సు సౌకర్య కల్పించాలని కోరారు.కాగా విద్యార్థులకు చేస్తున్న రాస్తా రోకో,ధర్నాకు ఏబీవీపీ,కాంగ్రెస్ నాయకులు సంపూర్ణ మద్దతు చేశారు. నాయకులు పూజం కార్తీక్, భూమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మచ్చుపేటలో చోరీ

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కోట రాజేశం ఇంట్లో చోరీ జరిగింది. బుధవారం రాజేశం తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి, ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని వస్తువులు చిందవందరగా ఉన్నాయని తెలిపారు. దీంతో దొంగలు పడ్డట్లుగా గుర్తించారు. ఇంట్లో ఉన్న 28 తులాల వెండి, అర తులం బంగారం, 20వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా సంఘటన స్థలాన్ని ముత్తారం ఎస్ఐ బేతి రాములు సందర్శించి, పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అల్గునూర్ 8వ డివిజన్ కు చెందిన గోపు అనిల్ రెడ్డి సోదరి వివాహానికి మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన వరుకోలు సంపత్ కుమార్తె వివాహ వేడుకలకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నేరాలు-దారుణాలు

## పోచమ్మ ఆలయంలో బొడ్రాయి పూజ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రెవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బొడ్రాయి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ కొత్తూరు లింగమ్మ, కొత్తూరు రాజేందర్, ఉపసర్పంచ్ కొమురయ్య, గ్రామ పెద్దలు, యువకులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## విహార యాత్రలో విషాదం

**- నక్షత్ర రియల్ ఎస్టేట్‌లో ఏజంట్ మృతి**
**- మృతుడు వీరారెడ్డి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



విహార యాత్రకు వెళ్లిన గోదావరిఖని రమేష్ నగర్‌కు చెందిన కట్కూరి వీరారెడ్డి (47) మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంగా నడుస్తున్న నక్షత్ర ఇన్ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్‌లో ఆయన ఏజంట్‌గా పని చేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఏజంట్లుగా పని చేస్తున్న దాదాపు వంద మందిని రియల్ ఎస్టేట్ వ్యాపార అధినేత గోవా టూర్‌కు తీసుకు వెళ్లారు. ఈ విహార యాత్రలో వీరారెడ్డి గుండె పోటుకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన మిత్రులు, సన్నిహితులు వీరారెడ్డి కుటుంబ రోడ్డున పడుతుందని, ఆర్థికంగా వారికి సహాయం చేసి మృతున్ని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. గోవాలోనే గుండె నొప్పితో బాధ పడుతున్న వీరారెడ్డి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ పోషణకై కమీషన్‌పై ప్లాట్లు అమ్మించే ఏజంట్‌కు ఇలాంటి పరిణామం జరగడం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కొల్పోయిన ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుని కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని సన్నిహితులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## విగ్రహాల పున: ప్రతిష్ట - సహిత నూతన పుష్కరిణి ప్రారంభ మహోత్సవంలో ఎమ్మెల్యే దాసరి

**-- దాతలచే నిర్మించే నూతన గృహ వసతి సముదాయానికి శంకుస్థాపన ఎమ్మెల్యే దాసరి**

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం నందు శ్రీ వీరభద్ర స్వామి - శ్రీ బంగారు పోచమ్మ - శ్రీ మదన పోచమ్మ పున: ప్రతిష్ట సహిత - నూతన పుష్కరిణి ప్రారంభోత్సవ మహోత్సవంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని దాతలచే నిర్మించే నూతన గృహ వసతి సముదాయానికి శంకుస్థాపన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేశారు.

## రైతులకు కరెంట్ కష్టాలు

**: సాహెబ్ హుస్సేన్**

వీణవంక, ప్రభాత వార్త:
ప్రభుత్వం 24 గంటల కరెంట్ అని 12 గంటలు కూడా ఇవ్వడం లేదని, కరెంట్ కు టైమింగ్ లేదని మండల కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.... గత సంవత్సరం డిసెంబర్ మాసంలో వేసిన వరి నాట్లకు కరెంటు లేక చాలా పొలాలు ఎండిపోయాయని, తక్షణమే పొలాలు ఎండిపోకుండా రైతులకు నాణ్యమైన ఉచిత 24 గంటల కరెంట్ ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఏసిడి చార్జీల పేరిట వినియోగదారుల నుండి వసూలు చేసిన మొత్తాన్ని వారికి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం

**- జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు భద్రతతో పాటు ప్రత్యేక గౌరవం లభిస్తుందని మంథని జడ్పీటీసీ తగరం సుమతల శంకర్‌లాల్ అన్నారు. గురువారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమంల ఆమె ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీలకు నూతన వస్త్రాలతో పాటు పండ్లు, స్వీట్లను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ



బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను గొప్పగా చూసుకుంటుందని దీనిలో భాగంగా ఆడబిడ్డల వివాహాసయంలో కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.1లక్ష రూపాయల వరకు అందిస్తుందని అదేవిధంగా గర్భిణీ సమయంలో ప్రతినెల పౌష్టికాహారం అందించటంతో పాటు పాలుగుడ్లు అందించటం జరుగుతుందని డెలివరి సమయంలో కెసిఆర్‌కిట్టుతో పాటు ఆర్థిక సహాయం అందించటం జరుగు తుందన్నారు. ఇవే కాకుండా మహిళా గ్రూపులకు వివిధ రకాల సహాకారం అందించటం జరుగుతుందన్నారు. అదే విధంగా పేదవారికి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, మాజీ ఎంపిటిసి మంథని లక్ష్మన్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గువ్వల రాజశేఖర్, తగరం శంకర్‌లాల్,బొడ్డు సదా నందం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, టీచర్లు మంథని సుజాత, శీలం సుశీల, ఎఎన్ఎం సునిత, ఆశావర్కర్స్ రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం అన్నారు. గురువారం మండలంలోని ఆకునూర్ గ్రామంలో వాలిబాల్ డే ను పురస్కరించుకొని నిర్వహించిన వాలిబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలుపు ఓటులను సమానంగా తీసుకొని క్రీడా స్పూర్తి ముందు సాగాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి దోహదపడుతాయని తెలిపారు. రెండు సార్లు ఇండియా తరుపున వాలిబాల్ ఆడానని తెలిపారు. అనంతరం జాతీయ వాలిబాల్ క్రీడాకారుడైన ఎస్ఐ జన్ను ఆరోగ్యంను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సుధాకర్, భాస్కర్, సమ్మయ్య, సమ్మయ్య, రాజు, రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, మాలతి, స్వర్ణలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూమారేడుపాకలో రెండవ విడత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా గురువారం న్యూమారేడు పాకలో సింగరేణి యాజమాన్యం రెండవ విడత ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 81 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, కార్పొరేటర్ తాళ్ల అమృతమ్మ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమీ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రజలు పన్నులు కట్టి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీ లోని పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు కట్టి జమ్మికుంట పట్టణ అభివృద్ధికి సహకరించాలని జమ్మి కుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజలు, వ్యాపారులు సకాలంలో ఇంటి పన్నులు, నల్ల పన్నులు, షాపులకు ట్రేడ్ లైసెన్స్‌ల పన్నులు జమ్మికుంట మున్సిపాలిటికి కట్టి జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని కోరారు. నల్ల నీరు వృధా చేయవద్దని,ప్రజల అవసరం మేరకు నీటిని వాడుకోవాలని తర్వాత నల్లాలను ఆఫ్ చేయాలని సూచించారు. మురికి కాలువలో నల్ల వైపు వేయవద్దని అలా చేయడం వల్ల మిషన్ భగీరథ నీరు కలుషతమై ప్రజలు అనారోగ్యం బారిన పడతారని అన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలను పిలుపునిచ్చారు.

## పీఆర్సీకై ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలి

**పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

**పెన్షనర్ల సంఘం అధ్యక్షులు గంగరాజం**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని,పీఆర్సీ కోసం ఒక కమిటీని నియమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం కోరారు.గురువారం స్థానిక పెన్షనర్ల సంఘ భవన్‌లో కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన గంగరాజం ఆధ్వర్యంలో సభ్యులు చర్చించి 6 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పై ఇటీవల ప్రయత్నాలు ప్రశంసించ దగినవన్నారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు రెండు కరువు భత్యాలు రావాల్సి ఉందన్నారు.ప్రతినెలా ఒకటవ తేదినా పెన్షన్ వేయాలని,కమ్యూనిటీ పెన్షన్ 15 ఏండ్ల నుంచి 12 ఏండ్లకు తగ్గించి వర్తింపజేయాలని కోరారు.398 వేతనంతో పనిచేసిన టీచర్లకు సర్వీస్ పేపర్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు.పిఆర్సీ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగుల,పెన్షనర్ల కోసం వెంటనే కమిటీ వేయాలని,సత్వరమే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఎల్లా గంగరాజం కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కరభూజ రవీంధర్‌తో పాటు మల్లికార్జున్,ధరన్ బాబుతో పాటు పలువురు ఉన్నారు.

# కోరుట్ల వార్త

## క్రమశిక్షణతో విదులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

మంథని - ప్రభాతవార్త



పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ఉండాలని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. పెద్దపల్లి డిసిపిగా భాద్య తలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఆయన గురువారం మంథని పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించటంతో పాటు నేరాల వివరాలు, కేసుల పురోగత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుస్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వర్టికల్ విదానం 5ఎస్ విధానంపై మరింత అవగాహన పెంపొందించుకునేందుకు అధికారులకు సిబ్బందికి శిక్షణ అందజేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపైన తక్షణమే స్పందించి భాదితులకు న్యాయం చేసేవిధంగా చూడాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. నేరాల నియంత్రణ కోసం ప్రజల్లో సిసికెమెరాల ఏర్పాటుపైన అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట గోదావరిఖని ఎసిపి గిరిప్రసాద్, మంథని సిఐ సతీష్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాణి తదితరులు ఉన్నారు.

## పండిత, పిఇటీలకు పదోన్నతులు కల్పించాలి

**ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టులు మంజూరు చేయాలి**

**ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానంద్ గౌడ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పండిత,పిఇటీ లకు ఇదే షెడ్యూల్‌లో పదోన్నతులు కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యక్తిగత పని నిమిత్తం నిర్మల్ వెళ్తున్న సందర్భంగా గురువారం జగిత్యాలలో కొద్దిసేపు ఆగిన సదానందం గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పండిట్,పిఈటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని,గతంలో ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.అలానే ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల (ఎల్‌ఎఫ్‌ఎల్)పోస్టులు కూడా మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.ఎస్జీటీగా పనిచేస్తూ డిఎస్సీ ద్వారా ఎస్ఏ గా నియామకం అయిన పక్షంలో ఎస్జీటీ సర్వీస్‌కి ఎంటైటిల్ పాయింట్లు ఇవ్వాలని అన్నారు.సీనియారిటీ జాబితా తయారీలో నిబంధనలు పాటించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మాన్యువల్ పద్ధతిలోనే పదోన్నతులు పూర్తి చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ పలుకుబడి బదిలీలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్,కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ,ప్రధాన కార్యదర్శి నల్ల సాయికుమార్,కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు నల్ల రాజకిరణ్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# గాన స్వరాభిషేకాన్ని విజయవంతం చేద్దాం

## శ్రీ సాంబశివ నాగేశ్వరాలయ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి ఆహ్మన పత్రిక ఆవిష్కరణ

బుగ్గారం,ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18న బుగ్గారంలోని సంతాన యుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయంలో ఆధ్యాత్మిక, ఉద్యమాల కళాకారుడు నక్క రాజుచే నిర్వ హించబడే 24 గంటల నిర్మిరామ మహాశివ సంకల్ప గాన స్వరాభిషేకాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రముఖ ఆధ్యాత్మిక, ఉద్యమాల కళాకారుడు నక్క రాజు, ఇతర ప్రముఖులు, శివదీక్ష స్వాములతో కలిసి ఆహ్వాన పత్రికలను మసర్తి రాజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 శనివారం ఉదయం



8.00 గంటల నుండి ఈనెల 19 ఆదివారం ఉదయం 8.00 గంటల వరకు ఈ భక్తి గానాల స్వరాభిషేకం జరుగు తుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నంబి వేణు గోపాలా చార్య కౌశిక, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర నలుమూలల నుండి ప్రము ఖులు, ప్రజాప్రతి నిధులు, వివిధ పార్టీల అధినేతలు, నాయ కులు, అధికారులు, ఆచా ర్యులు, పండితులు హాజరు కాను న్నారని ఆయన వివరించారు. అలాగే ఈనెల 16 నుండి 19 వరకు మహా శివరాత్రి జాతర ఉత్స వాలు ఘనంగా నిర్వ హించబ డుతాయని రాజిరెడ్డి సూచి ంచారు. ఈ కార్యక్ర మంలో ఆలయ నిర్వాహకులు కటుకూరి అంజ య్య, బుగ్గారం మండల వైస్ ఎంపిపి జోగినపెల్లి సుచెందర్, ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ఉపా ధ్యాక్షులు సుంకం ప్రశాంత్, విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ పెద ననేని రాగన్న, బొద్దుల లక్ష్మణ్, దసర్తి పూర్ణచందర్, గడ్డం రమేష్, శివదీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజన మహామేళాను సద్వినియోగం చేసుకోండి

వెల్గటూర్,ప్రభాతవార్త :

ఈనెల 9,10 తేదిల్లో అన్ని పోస్ట్ ఆఫీసుల్లో నిర్వహించే సుకన్య సమృద్ధి యోజన మహామేళాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎండపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ టి.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లలోపు ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులు పాప జనన ధృవీకరణ పత్రం, తల్లి లేదా తండ్రి ఆధార్‌కార్డు, పాన్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 250 రూపాయలతో ఏదైనా పోస్టు ఆఫీసులో ఖాతా తెరవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి తపాలశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత కుటుంబానికి ఏఎంసి చైర్మన్ పరామర్శ

వెల్గటూర్,ప్రభాతవార్త :



రాష్ట్ర బిజెపి నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపిపి ఎండి బషీర్ తండ్రి నాసర్ మహమ్మద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ గురువారం బషీర్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట అంబారిపేట ఎంపిటిసి జాడి సుజాత రాజేశం, గుండా జగదీశ్వర్, తిరుమల అంజయ్య, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కంట్రోలర్‌గా పదోన్నతి పొందిన టిఎస్ సింగ్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఠాకూర్ శివదయాల్ సింగ్ (టిఎస్ సింగ్) కంట్రోలర్‌గా పదోన్నతి లభించింది. సైదాపూర్ మండలం శివరాంపల్లి గ్రామానికి చెందిన టిఎస్ సింగ్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన ఉద్యమకారుడు, ఆర్టీసి మజ్దూర్ సంఘంలో కీలక భాద్యతలు నిర్వహించారు. కండక్టర్స్ అసోసియేషన్, ట్రాన్స్‌పోర్టు మజ్దూర్ సంఘం, నేషనల్ మజ్దూర్ సంఘం, తెలంగాణ మజ్దూర్ సంఘాలలో పని చేశాడు. టిఎస్ సింగ్‌కు పదోన్నతి రావడం పట్ల హుజూరాబాద్ పట్టణ కార్మిక సంఘ, ప్రజా సంఘాల, విద్యావంతుల వేదిక నాయకులు అభినందనలు తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా శ్యాంసుందర్ నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త :

బిసి సంక్షేమ సంఘం ధర్మపురి మండలశాఖ అధ్యక్షునిగా స్తంభంకాడి శ్యాంసుందర్‌ను నియమిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం నాయకులు నియామకపు లేఖను శ్యాంసుందర్‌కు అందించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సూచనల మేరకు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ నియామకపు లేఖను శ్యాంసుందర్‌కు అందించారు. ఈ సందర్భంగా సుందర్ తన నియామకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి రమేష్ తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి కులస్తుల సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మండల కో ఆప్షన్ సభ్యులు

బుగ్గారం,ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్య తలు స్వీకరించిన షేక్ యాష్మిన్ బాషాను మర్యా ద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపిన బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యు లు మహ్మద్ అబ్దుల్ రహమాన్ (బుగ్గారం), మహ్మద్ రియాజ్ (వెల్గటూర్), మహ్మద్ రహీం(పెగడపెల్లి), మహ్మద్ అజార్(మల్యాల) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితెల ప్రణవ్‌బాబు పెళ్ళిరోజు వేడుకలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వొడితెల మృణాళిని - ప్రణవ్‌బాబుల



పెళ్ళి రోజు వేడుకలను గురువారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వొడితెల ప్రణవ్‌బాబు, మృణాళిని దంపతులు అయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ ఇలాంటి పెళ్ళి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ యూత్ నాయకులు పాకాల మధుకర్‌రెడ్డి, టేకుల శ్రావణ్, రాకేష్ కుమార్, మంద సాయికృష్ణ, బొంగోని రాజు, బండ నవీన్, పంజాల మురళీ, తిరుపతి, వెంకటేశ్, విష్ణువర్ధన్, దేవరాజు, ఆన్వేష్ పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలానికి చెందిన పలువురు ఏఎన్ఎంలను గురువారం ఉదయం జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎన్ఎంలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గతంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవని అందరిని పర్మినెంట్ చేస్తామని చెప్పి ఏళ్ళు గడుస్తున్నా తమ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఆర్‌హెచ్ స్కీం కింద ఏళ్ళ తరబడి ఉద్యోగం చేస్తున్నామని, కరోనా కష్టకాలంలో పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యోగం చేశామని గుర్తు చేశారు. తమను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ తో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి సొంత పూచికత్తుపై వదిలేశారని తెలిపారు. ఏఎన్ఎంలు ఎండి. సాజిదా పర్వీన్, డి. రజిత, రమ, కె. శ్యామల, వి. రమ, సంధ్యలు ఉన్నారు.

## సంతు రవిదాస్ సేవలు మరువలేనివి

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

హుజూరాబాద్, ప్రభాతవార్త :



జాతిని ఐక్యం చేయడంలో సంతు రవిదాస్ మహారాజు సేవలు మరువలేనివని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం బిజెపి ఎస్సీ మోర్చా అధ్వర్యంలో సంతు రవిదాస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బొరగాల సారయ్యతో పాటు పలువురిని శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశి శక్తులు కుట్ర పన్నుతున్న సమయంలో కులాల మధ్య చిచ్చు రేపి మత మార్పిడులకు గురి చేస్తున్న సయంలో సంతు రవిదాస్ ధర్మం వైపు నిలబడి జాతిని ఐక్యం చేయడంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. భక్తి, కవిత్వం ద్వారా నిమ్న వర్గాలను చైతన్యం చేసి మత మార్పిడులకు గురైన వారిని తిరిగి స్వధర్మంలోకి తీసుకురా వడానికి కృషి చేశారని అన్నారు. దేశమంతా పర్యటించి జాతీయ భావాన్ని, స్వాభిమానాన్ని జాగృతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యంరావు, జెల్ల సుధాకర్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్నేని దేవేందర్‌రావు, దామెర అనురాగ్, రోహిత్, ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, యాళ్ళ సంజీవరెడ్డి, సబ్బని రమేష్, పోతుల సంజీవ్, గంగిశెట్టి ప్రభాకర్, నాయకులు గంట సంపత్ తదిరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ లతీఫీ-40 ఎంట్రెన్స్ టెస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ 10వ తరగతి విద్యార్థి ఆఫముద్దీన్ డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో జరిగిన జేఈఈ, మెయిన్స్, ఐఐటి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో మంచి మార్కులు సాధించి ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఈ విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ టి.సచిన్ ఆఫముద్దిన్ కృషి అభినందనలు తెలియజేశారు.

మెటుపల్లి వార్త

# 23వ డివిజన్‌లో రోడ్డెక్కిన ప్రజలు

### - పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో భీమునిపట్నంకు చెందిన కాలనీవాసులు పారిశుద్ధ్యం లోపించడం వల్ల తీవ్ర దుర్గంధం భరించలేక రోడ్డెక్కారు. గురువారం నాడు ఏకంగా ఒక రోజు నిరాహార దీక్ష కూడా చేపట్టారు. భీమునిపట్నం ఏరియాలో పెద్ద మొత్తంలో కాంట్రాక్టు కార్మిక సమూహాలు నివసిసా _యి. ఈ ప్రాంతానికి పారిశుద్ధ్యం పనులు నిర్వహించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 23వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సావిత్రి అనారోగ్యంతో మృతి చెంది ఏడాది గడిచినప్పటికీ ఆ ప్రాంతంలో ఎన్నికలు నిర్వహించడంలో అధికారులు తీవ్ర స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఒక కార్పొరేటర్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. గురువారం జరిగిన ఈ దీక్షా కార్యక్రమానికి హెచ్ఎంఎస్ నాయకుడు తోట వేణు నాయకత్వం వహించారు. ఈ దుస్థితికి కారణం మున్సిపల్ అధికారులేనని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. భీముని పట్నం నుంచి ప్రవహించే మురుగు కాలువకు పూడిక తీయకపోవడం కారణంగా చెత్తా చెదారం జామై విపరీతమైన వాసన వస్తుందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే శుభ్ర పరిచి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజల అసౌకర్యాన్ని గుర్తించాలని వారు అంటున్నారు. 5 డివిజన్లకు ఒక ట్రాక్టర్ ఏర్పాటు చేయడం వల్ల ఈ డివిజన్‌లో పారిశుధ్య పనులు లోపిస్తున్నాయని తోట వేణు ఆరోపించారు. వెంటనే మరో ట్రాక్టర్‌ను కేటాయించి పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్, సురేష్, శ్రీను, సంజీవ్, జావిద్, స్వరూప, శంకరమ్మ, మల్లమ్మ తదితరులున్నారు.

## నల్ల బ్యాడ్జిలతో పండిత, పిఈటిల నిరసన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పండిత, పిఈటి జెఎసి పిలుపు మేరకు 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ భాష పండితుల పోస్టులు గత 25సం.ల నుంచి ఎస్‌జిటి వేతనంతో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించడం జరుగుతుంది. భాష పండితుల పోస్టులు అప్‌గ్రేడ్, చేయనందుకు స్కూల్ అసిస్టెంట్ హోద కల్పించకపోవడం వల్ల 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పండితుల జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8తరగతులు మాత్రమే బోధిస్తామని ముఖ్యమంత్రి భాష పండితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వం స్పందించి భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అల్లకట్టు సత్యనారాయణ, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, సుంచు ఆశోక్, జ్ఞానేశ్వర్, వేల్పుల స్వామి, శ్రీనివాస్, భరత్‌కుమార్, స్వామి, ఖాదీర్ నర్సయ్య, నవీన్‌కుమార్, జ్యోతి, రజిని, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంల ఆరెస్టులు గృహ నిర్భందాలు పాశవికచర్య

### -టిపిసిసి నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



రాష్ట్రంలోని తమ న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం గాంధేయ మార్గంలో అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తున్న రెండవ శ్రేణి ఎఎన్‌ఎంలను గృహ నిర్భందం చేయడం పాశవికచర్య అని టిపిసిసి నాయకుడు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మొగిలిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గొల్కొండ రమేష్ నివాసంలో నిర్వహించిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ వైద్య సిబ్బందితో కలిసి ఎఎన్‌ఎంలు ప్రజలకు అందించిన సేవలు నిరూపమైనవని ప్రాణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడారాని అలాంటి ఎఎన్‌ఎంలు ఈ రోజు రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని 16సం.లుగా కాంట్రాక్ట్ పద్దతిలో సేవలందిస్తున్న ఎఎన్‌ఎంలను బేషరత్‌గా ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా క్రమబద్దీకరించాలని తెలిపారు. 16జీవోను వెంటనే అమలు చేయాలని అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తున్న ఎఎన్‌ఎంల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండ్ల రాములు, గొల్కొండ రమేష్, ఎఎంసి మాజీ చైర్మెన్ సత్యనారాయణ, తిరుమల గంగాధర్, రాజోజి సదానంద, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బ్లాక్ పంచాయితీ డెవలప్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌పై ఎంపిపి జాజాల భీమేశ్వరి అధ్యక్షతన గురువారం సమావేశం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులపై మండలంలోని ఆయా గ్రామాల ఎంపిటిసిలతో, ఆధికారులతో ఎంపిపి జాజాల భీమేశ్వరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు పోనుకంటి వెంకట్, ఎంపిటిసిలు తిమ్మని రాములు , దేశెట్టి మమత రాజరెడ్డి, దేశెట్టి శాంతాజీవన్, బోరిగం వివేకవర్ధిని మహేష్, కో ఆప్షన్ చిన్నారెడ్డి, మండల పంచాయితీ అధికారి దొండ కృపాకర్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



క్షేత్ర ప్రదర్శనలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి బ్యాంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు బ్యాంక్‌లోని వివిధ కౌంటర్లు, అక్కడ లభించే సేవలను ఆసక్తిగా గమనించారు. బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు ఎలా జమా చేయాలి, ఎలా విత్ డ్రా చేయాలి, దాని కోసం ఏ ఫారం నింపాలనే విషయాలను, బ్యాంక్ వారు అందించే వడ్డీ రేట్లు, కేవైసి అంటే ఏమిటి, ఎటిఎం కార్డు ఎలా పొందాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఎలా చేసుకోవాలి, బ్యాంక్‌లో అందుబాటులో ఉండే వివిధ రకాల సేవల గురించి బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగాగాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి కాలంలో అందరికీ బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పిల్లలచే బ్యాంక్ సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు అన్ని వివరించిన ఎస్‌బిఐ మెనేజర్ మస్తాన్ వలీకి కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం పరిధిలోని ముత్తారం గ్రామానికి చెందిన బొంగోని తిరుపతి (53) కరీంనగర్‌లోని పోలీస్ టూ టౌన్‌లో హోంగార్డ్ విధులు నిర్వహిస్తున్నాడు. గత ఆదివారం తన సొంత వ్యవసాయ బావి వద్ద వ్యవసాయ పనులు చూసుకుంటూండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి స్వల్ప అస్వస్థకు గురైనాడు. మరుసటి రోజు కరీంనగర్‌లోని పోలీస్ టూ టౌన్ నందు విధులు నిర్వహించుకుని తిరిగి బైక్‌పై ఇంటికి వస్తుండగా తీవ్రమైన తలనొప్పితో ఇంటికి చేరుకున్నాక, కాళ్ళు చేతులకు పక్షవాతం రావడం గమనించడం కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. శస్త్ర చికిత్స అనంతరం చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిన హోంగార్డ్ తిరుపతి గురువారం మధ్యాహ్నం మరణించాడు. గత కొన్ని సంవత్సరాల పాటు స్థానిక శంకరపట్నం పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన హోంగార్డ్ తిరుపతి మరణం పట్ల స్థానిక ఎస్ఐ డి. చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## 24గం.ల విద్యుత్ అందించాలని రైతుల డిమాండ్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వ్యవసాయానికి 24గం,ల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం గ్రామ శివారులో గల 63వ నెంబర్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గం.ల కరెంట్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీని మరిచిపోయి సమయపాలన లేకుండా కరెంట్ సరఫరాతో రైతులంతా తీవ్రంగా నష్టపోతున్నామని చేతికి వచ్చే పంట నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమయపాలన లేకుండా విద్యుత్ అంతరాయంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని పగటిపూట కూడా త్రీఫేజ్ కరెంట్ ఎలాంటి సమయపాలన లేకుండా కోతలు పెడుతున్నారాని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో మాదిరి పగటి పూటనే త్రీఫేజ్ కరెంట్‌ను కనీసం 10 నుండి 12గం.ల పాటు అందించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళాల వెల్లువ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎజ్జ కొమురయ్య (లైన్ ఇన్స్పెక్టర్) రూ. 15,116, తాటికంటి శ్రీనివాస్ రూ.10,216, బోళవేన రాములు రూ. 10,116, బండారి బాలరాజు రూ. 10,116, బండారి కుమారస్వామి రూ. 10,116రూపాయల విరాళాలు అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్లపల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, పోచమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటి సభ్యులు బండారి తిరుపతి, బోళవేన ఎర్రయ్య, బండారి రమేష్, బండారి బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల హక్కులను కాపాడటంకు, అదే విధంగా నూతన హక్కులను సాధించడంకు భవిష్యత్ కార్యాచరణకు సిద్ధంమైతున్నట్లు దానికి సంబంధించిన సమావేశంను విజయ వంతం చేయాలని పోస్టర్‌ను మండలంలోని సెంటీనరీకాలనీలోని అమరవీరుల స్తూపం వద్ద నాయకులు ఆవిష్కరించారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలోని అమరవీరుల స్తూపంవద్ద రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ఆధ్వర్యంలో సమావేశమైన తెలంగాణ ఉద్యమకారులు మార్చి 12న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణపై తెలంగాణ



ఉద్యమకారుల వేధిక అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని నూనె రాజేశం తెలిపారు. అదే విధంగా హక్కులను కాపాడటంకు, నూతన హక్కులు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నెలకు రూ.20వేల పెన్షన్, ఉచిత ఆరోగ్య కార్డులు, ఉచిత ప్రయాణంకు పాసులు తదితర హక్కులను సాధించడంకు కార్యా చరణకు సిద్ధంమైతున్నట్లు ఉద్యమ కారులు తెలిపారు. అదే విధంగా దానికి సంబంధించిన సమావేశంను విజయవంతం చేయా లని రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాలతో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్క రించినట్లు వారు తెలిపారు. ఈకార్య క్రమంలో ఉద్యమకారుల మహిళ రాష్ట్ర అధ్యక్షులు పోతు జ్యోతి, తదితర ఉద్యమ నాయకులు కళా ధర్‌రెడ్డి, బూరుగు శంకర్‌గౌడ్, బోగే లింగయ్య తదితర ఉద్యమకారులున్నారు.

## జానపద కళాకారునికి ఆర్థిక సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జానపద కళాకారుడు దుబాసి శ్రీనివాస్‌కు కాటారం పిఎసి ఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలో జరుగనున్న తెలుగు రాష్ట్రాల యక్షగాన ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళ్తున్న శ్రీనివాస్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడన్న సమాచారంతో కార్యక్రమంలో పాల్గొనేందుకు పూర్తి ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన చల్లా నారాయణ రెడ్డికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల పరిధీలోని కరీంపేట గ్రామంలో గురువారం సిసి రోడ్ల పనులను జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చొరవతో కరీంపేట గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ పనులు పూర్తి కావడంతో మరిన్ని నిధులను గ్రామానికి మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనపర్తి మల్లయ్య, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మైపాల్, ఉప సర్పంచ్ చింతం కుమార్, సభ్యులు చింతం రాజేశం, స్వరూప, మండల నాయకులు ఉమ్మెంతల సతీష్ రెడ్డి, మొకిరాల కిషన్ రావు, రంజీత్ రావు, గోపి, శ్రీనివాస్, జగదీశ్వర్, రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### - రామగుండం తహశీల్దార్ జాహెద్ పాషా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం నివాస గృహం లేని నిరుపేదలు ఫిబ్రవరి 9 నుంచి 15 వరకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని రామగుండం తహశీల్దార్ జాహెద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఫొటో, ముబైల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు, బ్యాంక్ వివరాలు, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, క్రమ సంఖ్య ఒకటి నుంచి ఏడు వరకు తీసుకొని డబుల్ బెడ్ రూం గురించి మీ సేవలో నమోదు చేసుకోవాలని తహశీల్దార్ వివరించారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఎలిగేడు, జూలపల్లి వైద్యాధికారి నిస్సి కృష్ణానా, సంపత్‌రెడ్డిలు అన్నారు. గురువారం నారాయణపల్లి గ్రామంలో 136 మందికి కంటి పరీక్షలు చేసి 27 రీడింగ్ అద్దాలను అందజేసినట్లు జూలపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి 179 మందికి పరీక్షలు చేసి 27 మందికి రీడింగ్ అద్దాలను కీచులాటపల్లెలో 139 మందికి పరీక్షలు చేసి 13 మందికి రీడింగ్ అద్దాలను అందజేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

### - మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మండలంలో గతంలో డ్రా నిర్వహించి ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణకు ఆయన వినతి పత్రం అందజేసి కోరినట్లు తెలిపారు. రామగుండం మండలానికి సంబంధించి డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ప్రక్రియ 2016లోన పూర్తయ్యిందని, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం, డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు కోసం అప్పటి ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని, రామగుండం మండల రెవెన ఉ్యా అధికారుల నేతృత్వంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ అనంతరం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మే 16, 2016న డ్రా తీసి రామగుండం పట్టణ ప్రాంతానికి 240 మంది, గ్రామీణ ప్రాంతానికి 160 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ డబుల్ బెడ్ ఇళ్లు దక్కాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఇళ్లు కేటాయించి న్యాయం చేయలని ఆయన కోరారు.

## సిపిఐ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన ఎస్ఐ మహేందర్ యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులను సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఓదెల గ్రామ శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, సమ్మెట నాగేందర్, పసెట్ల సదానందం, పలువురు సిపిఐ నాయకులను ముందస్తుగా ఎస్ఐ మహేందర్ యాదవ్ అరెస్టు చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరకుండా ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




## సుకన్య ఖాతాపై స్పెషల్ డ్రైవ్

రామగిరి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త

మండలంలోని సెంటీనరీకాలనీ పోస్టాఫీసు ఆధ్వర్యంలో గురువారం సుకన్య ఖాతాపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిచినట్లు సబ్ పోస్టుమాస్టర్ దొమ్మటి నరేంద్రచారి తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సంమృద్ధి యోజన్ ఖాతాపై ఇప్పట్టికే మండలంలోని వివిధ గ్రామాల్లో అవగహనలు కల్పించడం జరుగిందన్నారు. అదే విధంగా ఈఖాతా కలిగే ప్రయోజానాలను ఇప్పటికే తమశాఖాలో ఖాతాలు కలిగిన ఖాతాదారులకు సుకన్య సంమృద్ధి యోజన్ ఖాతా యొక్క ప్రయోజనం వివరింస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రెండురోజులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంను సెంటీనరీకాలనీ పోస్టాఫీసులో చేప్పటడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈరోజు కూడా సుకన్య ఖాతాపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈస్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో వనం రవీందర్‌రావు, ఎస్‌కె జాహురు, శ్రీను, శిరీష, శ్రీనివాస్, అనిల్, రాజ్‌కుమార్, మనోజ్ తదితరులున్నారు.

## మహిళ ఎంపిపి అధికారాలను అణగదొక్కుతున్నారు

రామగిరి,ఫిబ్రవరి09,ప్రభాతవార్త

రామగిరి మండల మహిళ ఎంపిపి అధికారాలను కొందరు నాయకుల ప్రొద్బలంతో మండల ఎంపిడిఓ, సంబంధిత అధికారులు మహిళ ఎంపిపి అని చూడకుండా అగౌరవపరుస్తూ, తమ అధికారాలను అనగదొక్కుతున్నారని మహిళ ఎంపిపి ఆరేళ్ళి దేవక్క గురువారం ఒక ప్రకటనలో ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే తాను మహిళ ఎంపిపి కొనసాగుతున్న క్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రత్యేక గౌవరం ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇవేం ఇవ్వడం లేదని, అది పక్కన పెట్టి చదువు రాదని హేళన చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా కొందరు నాయకుల ప్రొద్బలంతో తనను నిత్యం అగౌరవ పరుస్తున్నారన్నారు. తనకు తెలియకుండా అనేక సొంత నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆరోపించారు. ఎంపిపిగా గుర్తించకున్న కనీస అధికార పార్టీ మహిళ నాయకురాలుగా గుర్తించి కనీస మార్యద ఇవ్వడంలేదని, ఎంపిడిఓనే ఎంపిపి అంటూ అన్ని నిర్ణాయాలను తీసుకుంటూ వ్యహరిస్తున్నారని ప్రకటనలో ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా సంబంధిత అంశలపై స్థానిక ఎంపిడిఓపై ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

## ఫ్లానర్ ప్రింటింగ్ మిషన్ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వికెపి గనిలో గల సర్వే డిపార్ట్‌మెంట్‌లో అత్యంత అధునాతనమైన సాంకేతిక పరమైన సర్వే డ్రాయింట్ కెనాల్ ఫ్లానర్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. 3.6లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఈ సర్వే డ్రాయింగ్ ప్లానర్ మిషన్ ద్వారా గనిలో ప్లాన్ మ్యాప్‌లను అత్యంత స్పష్టంగా నాణ్యతతో కూడి వేగంగా ప్రింట్ చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా పనిలో జాప్యం లేకుండా త్వరగా సర్వే డ్రాయింగ్‌లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గని మెనేజర్ రవి కిరణ్, డివైఎస్ఎస్ఓ ఎండి అప్సర్ పాషా, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెనేజర్ వి.తిరుపతి, సంక్షేమాధికారి ఓంకారి బాబు, ఇంజనీర్ ఫణి కుమార్, రహమత్ అలీ, వినయ్, అజయ్, మహేందర్ రెడ్డి, ఫారుఖ్, ఫిట్ సెక్రటరీ వై.మల్లికార్జున్ ఉన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

- రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీకి శాఖపరమైన చర్యలపై ఆధారపూర్వక ఫిర్యాదు
- న్యాయం కోసం ఆమరణ దీక్షకు సన్నద్ధం




**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త షేక్ షాబీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య వీధుల్లో ఉండి అనుచిత ప్రవర్తనకు సంబంధించి 25.11.22 రోజున సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో అంశంకు నేను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన క్రమంలో సంబంధిత అంశం దృష్టి మారేలా అధికారులను తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తూ కల్పిత ఫిర్యాదు ద్వారా సమస్యను తప్పుదారి పట్టించేలా వ్యవహరించడమే కాక అదే రోజు రాత్రి 10.30 ప్రాంతంలో తన సన్నిహితుల ద్వారా మా ఇంటిపై దాడికి యత్నించిన విషయంపై పూర్తి ఆధారాలతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌కి ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తూ ఇందులో సమ్మయ్య, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ విధుల్లో చేరిన నాటి నుండి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రాష్ట్ర మానవ హక్కుల కమీషనర్ సహితం కేసులను ఎదుర్కొంటూ తన కార్యాలయంలోని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మంది సిబ్బందికి తనకు అనూకూలంగా వ్యవహరించేలా ప్రోత్సహిస్తూ ప్రశ్నించిన వారిని అనిచివేసే విధంగా అక్రమ దాడులు,ఫిర్యాదులు ద్వారా అధికారిక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం ఉన్నత అధికారులు వెను వెంటనే స్పందిస్తూ సంబంధిత కమీషనర్ వ్యవహార శైలిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని లేని యెడల న్యాయం కోసం రాష్ట్రం ప్రభుత్వం దృష్టికి సంబంధిత సమస్యను తీసుకువెళ్ళి క్రమంలో ఆమరణ దీక్షకు పూనుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రంజాన్, గూడూరి రమేష్, జున్నుతుల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఫ్రాన్స్ దేశపు పరిశోధకురాలు డా. అన్నే బజీ



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఫ్రాన్స్ దేశపు చారిత్రక పరిశోధకురాలు డా.అన్నే బజీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రారంభంలో విద్యార్థులకు, విద్యను నేర్చుకోవాలన్న తపన, ఆసక్తి, జిజ్ఞాసలు ఉండాలని అప్పుడే వారు విద్యారంగంలో రాణిస్తారాని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చైనా, జపాన్, ఇండోనేషియా, థాయిలాండ్, శ్రీలంక, ఈయూ, ఇండియా తదితర దేశాలలో పర్యటించానని, జపాన్ దేశ ప్రజలు మౌనంగా ఉంటారాని దాంతో వారు విద్యను నేర్చుకుంటారాని తెలిపారు. అలాగే చైనా ప్రజలు ఎప్పుడూ మాట్లాడుతూ ఉంటారాని దాంతో విద్యను వారు ఆర్జిస్తారాని, కానీ భారత దేశ ప్రజలు మాత్రం జిజ్ఞాసతో ఉండి, అన్ని రంగాలకు చెందిన విషయాలను నేర్చుకుంటారాని, అందువల్ల భారతదేశ ప్రజలు అంటే తనకు ఎనలేని అభిమానమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల తనకు పూర్తి నమ్మకం ఉందని ఆమె చాటి చెప్పారు. పరిశోధన అనేది నిరంతర ప్రక్రియ అని, లోహ శాస్త్ర పరిశోధనలో భాగంగా ఉత్తర తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ తదితర జిల్లాలో పర్యటిస్తున్నారాని అందువల్ల చరిత్ర, సంస్కృతులు తెలుస్తాయని ఫ్రాన్స్ దేశపు పరిశోధకురాలు డా.అన్నే బజీ స్పష్టం చేశారు. అనంతరం ఫ్రాన్స్ దేశపు పరిశోధకులు డా.అన్నేబజీతో స్థానిక కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది సెల్ఫీలు దిగి సంతోషపడ్డారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రముఖ చరిత్రకారులు సందర్శించడానికి ప్రధాన కారణం విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రముఖ చరిత్రకారులు డా.ఎస్.జై కిషన్ విదేశాల్లో చేసిన పరిశోధక పత్ర సమర్పన అని, ఆయనకు స్థానిక ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారు

- హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో రాజ్‌ఠాకూర్
- ఘనంగా 4వ రోజు 28, 30వ డివిజన్లలో పాదయాత్ర

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని మనస్ఫూర్తిగా కోరుకంటున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు 28, 30వ డివిజన్లలో గడప గడపకు, ప్రతి ఇంటింటికి తిరిగి మహిళలతో అప్యాయంగా మాట్లాడనని, ప్రతి మహిళ కూడా తనతో అప్యాయంగా మాట్లాడి సోదరునితో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ సారి ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నారని ఆయన అన్నారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్పూర్తితో ఎఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర స్పూర్తితో జరిగిన ఈ యాత్రలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యులు బతకలేని పరిస్థితులు వచ్చాయని, కేంద్ర ప్రభు త్వం రైతు వ్యతిరేకమైన నల్ల చట్టాలను తీసుకొస్తే, వాటికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపగా, రైతు సంఘాల మద్దతుతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితంగానే రైతు చట్టాలను వెనక్కి తీసుకున్నాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతులకు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి, నేటికి ఇవ్వకపోవడం వల్ల వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఈ రోజు తెలంగాణలో కనిపిస్తున్న వాస్తవ పరిస్థితులుగా ఉన్నా యని, అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే గత ఎన్నికల వేళ ప్రతి గనిపై తిరుగుతూ నిత్యం కార్మికులు విధులకు వెళ్లే మార్గమైన జిడికె 2ఎ వద్ద బ్రిడ్జీ విస్తరణ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కూడా పూర్తి చేయకుండా, కనీసం అక్కడ స్ట్రీట్ లైట్లు కూడా వెలిగించలేని అసమర్థ పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. రామగుండం నియోజక వర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కాల్వ లింగస్వామి, డివిజన్ అధ్యక్షులు వీరగోని మహేష్ గౌడ్, కార్పొరేటర్లు గాదం విజయానంద్, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, మాజీ కార్పొరేటర్ బొమ్మక రాజేష్, వీరబోయిన రవి యాదవ్, బిసి విభాగం అధ్యక్షులు గట్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేంధర్, పంజా శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొప్పుల శంకర్, మేకల పోశం, తిప్పారపు శ్రీనివాస్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌దూళికట్ట సతీష్, కీర్తి నాగరాజు, యువజన విభాగం నాయకులు కౌటం సతీష్, నజీం, సిరిశెట్టి సతీష్, దాసరి విజయ్,మెంతం ఉదయ్ రాజ్, కాంగ్రెస్ నాయకులున్నారు.





# రాజన్న ఆలయంలో దర్గాను ఐదురోజుల పాటు మూసి ఉంచాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**వేములవాడ, ప్రభాతవార్త :** రాజన్న ఆలయంలో ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లుగా ఆలయంలోని దర్గాను ఐదు రోజులపాటు మూసి ఉంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేసినట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుండి మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం కోసం దేవాలయంలో ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలు నిలిపివేయడం జరుగుతుందని, అలాగే భక్తుల సౌకర్యార్థం దర్గాను సైతం మూసివేయాలని బిజెపి పక్షాన కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, సుదర్శన్ యాదవ్, రామతీర్థపు హరీష్ పాల్గొన్నారు.

# స్త్రీనిధి జిల్లా టార్గెట్ 100% పూర్తి చేయాలి

- సోలార్ యూనిట్‌కై ధరఖాస్తులు చేసుకోవాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో స్త్రీనిధి టార్గెట్ 100% పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ పేర్కొన్నారు.స్త్రీనిధి రూఫ్ టాప్ సోలార్ అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ హాజరై స్త్రీనిధి సోలార్ రుణాలపై అవగాహన కల్పించారు.మహిళా సంఘాలకు స్త్రీనిధి ద్వారా రూఫ్ టాప్ సోలార్ యూనిట్లకు ఋణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 2కెవి కెపాసిటి గల యూనిట్లకు రూ.1 లక్ష,3కెవి కెపాసిటి గల యూనిట్లకు రూ.1.25 లక్షల ఋణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.యూనిట్ విలువకు కేంద్ర ప్రభుత్వం రెడ్కో శాఖ నుండి సబ్సిడీ లభిస్తుందని పేర్కొన్నారు.ఫిబ్రవరి నెల 28వ తేది వరకు వచ్చిన అప్లికేషన్‌లకు మాత్రమే పాత రేటు ప్రకారం సబ్సిడీ వర్తిస్తుందని తదుపరి వచ్చే అప్లికేషన్లకు సబ్సిడీ తగ్గి యూనిట్ విలువ పెరుగుతుందని పేర్కొన్నారు.కావున ఆసక్తి గల లబ్దిదారులు ఈ నెలాఖరులోగా తమ వివరాలు ఆన్లైన్లో ఎంటర్ చేసుకోవాలని తెలిపారు.ఇందులో నెట్ మీటర్ ద్వారా గృహ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన కరెంటుకి తిరిగి డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.అలాగే స్త్రీనిధి జిల్లా టార్గెట్ 100%శాతం పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో రెడ్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మి కాంతారావు,జిల్లా పంచాయతీ అధికారి నరేష్,మెప్మా జిల్లా ప్రాజెక్టు అధికారి బోనగిరి నరేష్,జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు,మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు,స్త్రీనిధి రీజనల్ మేనేజర్ దామల ఆనందరావు,మేనేజర్ మారుతి,అసిస్టెంట్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాలో ఫిబ్రవరి 11న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్‌లు
- జిల్లా సెషన్స్ జడ్జి జి.నీలిమ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా సెషన్స్ జడ్జి జి.నీలిమ,సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి ఏ.ప్రసాద్ వెల్లడించారు.ఈ సంవత్సరం నాలుగు జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా,ఈనెల 11న శనివారం మొదటి లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని కోర్టులలో క్రిమినల్,సివిల్,మోటర్ వాహన చట్టం సంబంధించిన కేసులు,చెక్ బౌన్స్ కేసులు,చిట్ ఫండ్‌లకు సంబంధించిన కేసులను,ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కేసులకు సంబంధించి గుర్తించిన కక్షిదారులకు నోటీసులను అందజేయడం జరిగిందని వివరించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు భూములకు కాన్సెంట్ అవార్డు ఇవ్వాలి

**- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో అనేక గ్రామాలోని వ్యవసాయ భూములు నీటిలోమునిగి పోతునా న్నయని అదేవిధంగా చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు కింద ల్యాండ్ అక్విజేషన్‌కింద భూములు కోల్పోయిన వారికి నేటికి పరిహారం ఇవ్వలేదని వీటికి కాన్సెన్ట్ అవార్డు ఇవ్వాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంసెబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి నేటికి పరిహారం రాలేదని ప్రభుత్వం దీని విషయంలో ఏలాంటి స్పందన చూపటం లేదని వెంటనే భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మూడు బ్యారేజీ పరిధిలో బ్యాక్‌వాటర్ మూలంగా అనేక వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. బ్యాక్‌వాటర్ మూలంగా మంథని, కాటారం, మహాదేవపూర్ మండలాల్లో అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముంపుకు గురవుతున్న గ్రామాలకు సంబంధించిన రైతుల భూములను తీసుకుని వాటికి జనరల్ అవార్డు కాకుండా కన్సెంట్ అవార్డు కింద భూములను తీసుకోవాలని ఆయన కోరారు. బ్యాక్‌వాటర్ మూలంగా రైతులకు జరుగుతున్న అన్యాయంపైన న్యాయం జరిగేవిధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఫైనాన్సు కార్పొరేషన్



ఏర్పాటు చేసి దానికి నిదులు కేటాయించాలని స్థలం కేటాయించిన భవనం నిర్మాణం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** పేద, బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కమిటి సమావేశం కామ్రేడ్ కొప్పుల శంకర్ అధ్యక్షతన స్థానిక మోత్కుల గూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు గాలికోదిలి ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని, కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి పేద, బడుగు, బలహీన వర్గాలకు కేటాయింపుల్లో నిరాశ ఎదురైందన్నారు. సిసిఐ సంస్థకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. గత సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో రూ. 9300 కోట్లు కేటాయించగా, 2023 బడ్జెట్‌లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించడం బిజెపి అనాలోచిత పాలనకు నిదర్శనం అన్నారు. పత్తి రైతులు, సంస్థ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌లో సిసిఐ సంస్థకు 20వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఆహార భద్రతకు నిధులు తగ్గించడం అంటే సంక్షేమ రంగాన్ని పూర్తిగా వదిలేస్తున్నట్లేనని అన్నారు. సామాజిక భద్రత కోసం వలసలు అపడం కోసం ఆనాడు యూపిఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని తీసుకొచ్చిందని మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో పథకానికి నిధులు కోతవిధిస్తూ వస్తుందన్నారు. గత సంవత్సరం 60వేల కోట్లు కోత విధిస్తే ఈ సంవత్సరం 30వేల కోట్లు కోత విధించి పథకం ప్రకారం ఉపాధీ హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన లేకపోగా దేశ వ్యాప్తంగా నిరుద్యోగం ఎన్నడు లేనంతగా పెరిగిపోయిందన్నారు. దేశంలో మతోన్మాద దాడులు పెరిగిపోయాయన్నారు. లైంగిక వేధింపులు పెరిగాయని, మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చిన్న చూపే చూసిందన్నారు. డబుల్ బెడ్ రూం లను అర్హులైన పేదలకు పంపిణీ చేయకపోవడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. వెంటనే రూమ్‌లను అర్హులైన పేదలకుకేటాయించాలని డిమాండ్ చేశారు. సిఎం ప్రకటించిన నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, ఖాళీ స్థలం లేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్నవారికి 3 లక్షలు కాకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన బంధ్‌కు రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ధరణి పోర్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జోన్ కార్యదర్శి శీలం అశోక్, కమిటి సభ్యులు చెల్పూరి రాములు, తిప్పరబోయిన శ్రీకాంత్, రమేష్ యాదవ్, బాసిర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నిక.. ఉత్కంఠంగా సాగిన ప్రక్రియ

**- ఒకరి ఏకగ్రీవం, మరోకరికి ఓటింగ్**

**- సెస్ మండల డైరెక్టర్‌ల ఎన్నికలను తలపించిన ఓటింగ్**


**- ఎన్నికల్లో ఉత్సహంగా పాల్గొన్న ఓటర్లు**

**- అధ్యంతం నువ్వా,నేనా అన్నట్టు సాగిన ఓటింగ్ సరళి**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నిక ఉత్కంఠంగా సాగింది. ఇటీవల నిర్వహించిన మండల సెస్ డైరెక్టర్‌ల ఓటింగ్ మాదిరిగా చివరి వరకు ఉత్కంఠంగా సాగడంతో ఎన్నిక పట్ల స్థానికుల్లో ఆసక్తిని రెకిత్తించింది.గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండు సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నికకు సెస్ ఎన్నికల అధికారి వైకుంఠం ప్రకటించడంతో బరిలో నలుగురు దిగారు. దీంతో అందులో ఒకరైనా ఎరవెల్లి కిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగితా ప్రతినిధి స్థానానికి ముగ్గురు పోటీలో నిలిచారు. వీరికి సెస్ ఎన్నికల అధికారి ఓటింగ్ నిర్వహించడంతో వంగాళ భూమేష్‌గౌడ్‌కు 73 ఓట్లు రాగా, సుంకరిరెడ్డికి 54 ఓట్లు, కుంటెల్లి రాజయ్యయాదవ్‌కు 45 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారి వైకుంఠం వంగాళ భూమేష్‌గౌడ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. కానీ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా కేవలం సుద్దాలలో ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టడంతో ఓటర్లు ఆసక్తిగా పాల్గొని, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామంలో మొత్తం 310 ఉండగా, 172 ఓట్లు పోలయ్యాయి. జరిగిన ఎన్నిక సోమవారం నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల వాయిదా పడి గురువారం నిర్వహించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే గత వారం



నుంచి సెస్ గ్రామ ప్రతినిధుల కోసం బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారం కొనసాగించడంమ్మై స్థానికంగా ఆసక్తిని కల్పించింది. దీంతో ఓటును వినియోగించుకునేలా అభ్యర్థులకు తంటాలు తప్పలేదు. కరెంట్ బిల్లులు బకాయిలు ఉన్న వారిని సెస్ అధికారులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిరాకరించారు. ఏదిఏమైనా మండల సెస్ డైరెక్టర్ ఎన్నికలను తలిపించాయని స్థానికులు చర్చించుకోవడం విశేషం. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఉపసర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ కాశవేణి మమత,బీఆర్ఎస్ నాయకులు శంకర్,మహేష్‌లు ఏర్పాట్లు చేశారు. ఎన్నికైనా అభ్యర్థులు నాయకులు శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.





# గొల్లపల్లి మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర

**- కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసింది**

**- నల్ల చట్టాల రద్దుకై రైతులు ప్రాణాలు పొట్టనపెట్టుకుంది**

**- 2 కోట్ల ఉద్యోగాలు,అకౌంట్లోకి రూ.15 లక్షలు ఎక్కడా...?**

**- ధర్మపురి దేవస్థానానికి రూ.500 కోట్లు ఇస్తానని**

**- మంత్రి కొప్పుల ఈశ్వర్ మోసం**

**- హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమంలో**

**- జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమం జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు నష్టం చేసి ప్రజలను మోసం చేస్తుందని 2014 కంటే ముందు బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,నల్లధనం వెలికి తెచ్చి ఒక్కొక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని,భూమి లేనివారికి భూమి ఇస్తామని ఇల్లులేని వారికి ఇల్లు ఇస్తామని నరేంద్రమోడి ప్రభుత్వం వాగ్దానం చేసిందని కానీ అధికారంలోకి వచ్చాక నోట్ల రద్దు చేశారని,నల్లచట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేశారని నల్ల చట్టాల రద్దు కోసం ఎంతో మంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని పెట్రోల్,డిజిల్ నిత్యవసర ధరలు పెంచేశారని,2014 లో సిలిండర్ ధర రూ.500 ఉంటే ఇప్పుడు రూ.1100 దాటిందని, విమానాలు, ఓడరేవులు, భూములు,రైల్వేలు కేవలం దేశంలో 10 శాతం ధనవంతులకే అప్పజెప్పిందని అయిన మా ప్రభుత్వంలో తప్పు చేసేవారు ఎవరూ లేరని బిజెపి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు.దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఎండ,వాన,చలి అని లెక్కచేయకుండా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపుగా 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని దాని విజయ లక్ష్యాలను కొనసాగింపుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్రను ప్రారంభించారని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను తీసుకెళ్లడానికి గడపగడపకి కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.2014లో కెసిఆర్ ధర్మపురి వచ్చి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం వద్ద యాగాలు,హోమాలు చేసి ధర్మపురిలోని గోదావరి నీరుతో నియోజకవర్గంలోని ప్రతి రైతు యొక్క పంట పొలాలను తడుపుతానని ధర్మపురి దేవస్థానానికి రూ.500 కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించి 2014లో కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేయమని అభ్యర్థించారని,డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని,ఇంటికో ఉద్యోగం ఇస్తానని,ప్రతి పేదవాడిని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పుడు హామీలన్ని మర్చారని,కాంగ్రెస్ కార్యకర్తలు చెమడ్చోడ్చి నన్ను గెలిపిస్తే కలెక్టర్ శరత్ పుణ్యమా అని గద్దెనెక్కి కూర్చున్నాడని ధర్మపురిలోని గోదావరి నీటిని లిఫ్ట్ ద్వారా హారీష్‌రావు హైదరాబాద్‌కు సిద్దిపేటకు,సిరిసిల్లకు నీటిని తీసుకెళ్తున్న ధర్మపురి నియోజకవర్గ రైతుల పంటలు ఎండిపోతున్న కొప్పుల ఈశ్వర్ స్పందించారని,రెవెన్యూ వాళ్లను పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని లక్షలు విలువచేసే పంట భూములను రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి లాక్కుంటున్నారని తెలిపారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీక శాఖ మంత్రిగా ఉన్న కేవలం సిఎంఆర్ఎఫ్ చెక్కులను,కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడానికి మాత్రమే ఉన్నారని ఇతర పార్టీల నుండి నాయకులను పిలిపించుకొని మీ ఊర్లలో వర్కులు ఇప్పిస్తానని పార్టీలో చేర్చుకునేందుకు వాళ్లని ప్రలోభాలకు గురి చేస్తున్నారని,మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురికి మంత్రిగా వ్యవహరిస్తున్నారా లేదా రాష్ట్రానికి మంత్రిగా వ్యవహరిస్తున్నారా అని ఈ సందర్బంగా లక్ష్మణ్‌కుమార్ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, రేవెల్ల సత్యనారాయణ పురంశెట్టి వెంకటేష్,ఎంపిటిసి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తాండ్ర సురేందర్, బీమా సంతోష్, కాసారపు రాయలింగంగౌడ్, ప్రవీణ్‌గౌడ్, నాగులపల్లి మహిపాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి, చిర్ర దిలీప్, చెవులమద్ది గంగాధర్, రమేష్, టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# బ్యాంకులను మోసం చేసే బిజెపి నేతలు మంత్రి కేటిఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటు

**- బిజెపివి నీచపు రాజకీయాలు...**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న**




**తంగళపల్లి, ప్రభాతవార్త :** బ్యాంకులను మోసం చేసే బీజేపీ నేతలు మంత్రి కేటిఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటు అని, బిజెపివి నీచపు రాజకీయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపీపీ పడగల మానసలు అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి నేతలు రాణి రుద్రమ, జిట్టా బాలకృష్ణరెడ్డిలు బ్యాంకుల నుండి తీసుకున్న రూ.18 కోట్లు ఎగనామం పెట్టడంపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. నీతులు చెప్తూ ప్రజలను మోసం చేసే అలవాటు బిజెపి నేతలకే చెల్లిందని పేర్కొన్నారు. బ్యాంకుల దగ్గర నుండి 18 కోట్లు రుణం తీసుకుని మోసం చేసిన మీరా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేస్తూ పాలన చేస్తున్న మీకు సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేసే బీజేపీ నేతలు నీతులు చెప్పడం మానుకోవాలని వెల్లడించారు. బ్యాంకులను మోసం చేసిన బిజెపి నాయకురాలు రాణి రుద్రమ మంత్రి కేటిఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. బ్యాంకుల నుండి రునాలు తీసుకొని మహిళలు సమయానికి కడుతుంటే ప్రజా నాయకురాలు అంటూ రాణి రుద్రమ బ్యాంకులను మోసం చేయడం ఎంతవరకు కరెక్టు అన్నారు. రాణి రుద్రమ చేసిన పనికి మహిళా లోకమే సిగ్గుపడుతుందని అన్నారు. మరోసారి మంత్రి కేటిఆర్‌పై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, బీసీ సెల్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జగన్, సంధ్యారాణి, రమేష్, హమీద్, మల్లికార్జున్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి బిజెపి శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ ప్రారంభం

**- రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ కేంద్రాల్లో, దాదాపు 11 వేల శక్తి కేంద్రాలలో భారతీయ జనతా పార్టీ కార్నర్ మీటింగ్స్‌ను నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. గురువారం వేములవాడ పట్టణం లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతాప రామకృష్ణ మాటాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారమే దిశగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. మొన్నటి సెస్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను ఓడినట్లు ప్రకటించి అధికార పార్టీ అప్రజాస్వామిక చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. 150 నుంచి 200 మందికి తగ్గకుండా శక్తి కేంద్రాలలో కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు, వేములవాడ దేవాలయానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో ప్రజల దృష్టికి తీసుకెళ్లి 2024లో బిజెపి ప్రభుత్వం అధికారమే లక్ష్యంగా కృషిచేయనున్నట్లు తెలిపారు. చందుర్తి మండలంలో జరిగే శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌కు బొడిగె శోభ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.

# విద్యుత్ కోతలు ఎత్తివేయాలి



**టేకులపల్లి,ప్రభాతవార్త:** విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సబ్ స్టేషన్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఆనంతరం వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా నాయకులు డి.ప్రసాద్, మండల కార్యదర్శి ధర్మపూరి వీరబ్రహ్మాచారిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తున్నమని ప్రచారం చేసుకుంటూ 24 ంగల కరెంటు కటింగ్ ఇస్తున్నారని, ఎద్దేవ చేశారు. విద్యుత్ కోతల వలన రైతాంగం ఇతర కుటీర ప్రరిశ్రమలు తీవ్ర ఇబ్బందలను ఎదుర్కోంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగం వరి,మొక్కజోన్న ,మిర్చి త ఓటలకు నీరును కట్టుకోవాలంటే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నదని అన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపధ్యంతో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం24 గంటల కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలకు అదనంగా విధించిన ఎసిడి బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ప్రకటించారని దాన్ని తక్షణమై అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఏసిడి పేరుతో వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు జర్పులా సుందర్, భూక్య పంతులు, భూక్య లాల్య, బానోఎత్ లింగ, ఈసం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖబరస్తాన్‌కు స్థలం కేటాయించాలంటూ రాస్తారోకో

**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:** వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలోని వైరా-మధిర ప్రధాన రహదారిపై ముస్లీం సోదరులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించడంతో వైరా-మధిర రోడ్డుపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దశాబ్దాలుగా రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్ లేకపోవడంతో మృతి చెందిన ముస్లీం మృతదేహాలను ఆ గ్రామంలో చెరువు కట్టపై ఖనసం చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటివరకు గెలిచిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు ఉన్నతాధికారులకు ఎమ్మెల్యేకు వారు అనేకసార్లు తమ సమస్యను తెలిపారు. రెబ్బవరం గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల పట్ల స్థలం కేటాయించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ వెంటనే రెబ్బవరం గ్రామానికి వెళ్లి ముస్లీం పెద్దలతో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు షేక్ లాల్‌బాషా, షేక్ సిరాజ్‌ఉద్దీన్, షేక్ అంకుష్, షేక్ మదార్, షేక్ లతీఫ్, షేక్ పీర్, షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిరుపేదలకు వరం



**- సర్పంచ్ అంజయ్య**

చందుర్తి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరంలాంటిదని, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని సర్పంచి దుమ్ము అంజయ్య అన్నారు. గురువారం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దుమ్ము అంజయ్య ఎంపీడీవో రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి అద్దాలతో పాటు కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. వైద్యులు గ్రామాలకు వచ్చి నిరుపేదలకు కంటి వెలుగు పరీక్షలు చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేల్పుల వనజ, పంచాయతీ కార్యదర్శి సందీప్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు కంటి వెలుగు బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పీఆర్‌టీయు 53వ ఆవిర్భావ దినోత్సవం



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద పీఆర్‌టీయు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆసంఘం మండల శాఖ ఆధ్వర్యంతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు జి. మోతిలాల్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు,రవిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు.1970 ఫిబ్రవరి 9న సంఘం ఆవిర్భావం నుండి ఈ 5 దశాభ్ధాల కాలంలో ఉపాధ్యాయులకు ఆర్థిక పరమైన, సర్వీస్ పరమైన ఎన్నో ప్రయోజనాలను చేకూర్చడంలో పిఆర్టీయు కీలక భూమిక పోషించిందన్నారు. పీఆర్‌సి , సీపిఎస్ ఉద్యోగులకు ఫ్యామిలి పెన్షన్ ఇప్పించిన ఘనత సంఘానిదేనని, ఉపాధ్యాయుల పదోన్నతతి,బదిలీల ప్రక్రీయను సాధించుకున్నామని, అవసరమైతే ఉద్యమం చేసి రాబోవు కాలంలో మరిన్ని ప్రమోజనాలు సాధించి పెడతామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి. సర్కార్, రాష్ట్ర కార్యదర్శి బియంవి నిర్మల, జిల్లా ఉపాధ్యాక్షులు టి. రవిందర్, జిల్లా కార్యదర్శి కె. ప్రసాద్, సత్యనారాయణ, బి. బాలాజీ, పి. సమ్మయ్య, బి.రమేష్, డి.రాజేష్‌ఖన్నా, జె. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

**వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:** వైరా మండలం పాలడుగు గ్రామంలో ఏఐసిసి పిలుపుమేరకు హాత్ సే జోడో యాత్ర నిర్వహించారు. హత్‌సే హాత్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పాలడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాదడుతూ వైరా నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మోదుగు రమేస్, కోసూరి వెంకటరమణ, పుట్టా రామారావు, కట్ల సాయికిరణ్, షేక్ మహ్మద్ అలి, బలుగూరి సైదుబాబు, మోదుగు కాంతారావు, గణపారపు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్‌టియు టిఎస్) 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పిఆర్‌టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి చిత్ర పటానికి ముందుగా పూల మాలలు వేసి, అనంతరం జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మోత్కూరి నారాయణ, పి.సంపత్ రావు, బి.రవినందన్ రావు, పి.శ్రీధర్ రావు, ఎస్.సంపత్ రెడ్డి, కూచయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కర్రే ప్రవీణ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు కూర రఘోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిలాల కేంద్రంలో కేక్ కట్ చేసి, ప్రధాన ఆసుపత్రిలోని మాత శిశు సంక్షేమ ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు క్రిష్ణమూర్తి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లెపాటి సంపత్ రావు, బాశెట్టి రవినందన్ రావు, పెర్కారి శ్రీధర్ రావు, మోత్కూరి నారాయాణ, కాసర్ల శ్రీనివాస్, రజిత, సంది సంపత్ రెడ్డి, కర్రె రాజు, రాజేశ్వర్ రావు, రవీందర్, రఘునందన్, జగదీశ్వర్ తదితరులున్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు



కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కలిగేటి కవిత కోరారు. మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండి ప్రైమరీ పాఠశాలను చిప్పకుర్తి కంటి వెలుగు శిభిరాన్ని గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. ఈసందర్భంగా ఎంపిపి కవిత గుండి గ్రామంలోని ప్రైమరి స్కూల్ పాఠశాలలోని బయోమెట్రిక్ విధానాన్ని మద్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్కూల్లలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సమయపాలన లేకుండా వచ్చి బయోమెట్రిక్ ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు రెండో విడత కంటి వెలుగును ప్రతిష్టాత్మక తీసుకున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి చూపులో ఎలాంటి లోపాలు లేకుండా సంబందిత డాక్టర్లు సూచించిన విధంగా టాబ్లెట్లు కండ్ల అద్దాలు వాడాలని సూచించారు. కాగా ఇప్పటి వరకు గోపాల్‌రావుపేట కంటి వెలుగు శిభిరంలో జనవరి 19 వ తేది నుండి పిబ్రవరి 9వరకు 340 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్ఆర్ మల్హోత్ర, సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ సంచులను పంపిణీ చేసిన కేసీఆర్ సేవాదళం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ సంచులను ఉపయోగించాలని గురువారం కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎలిగేడు మండల కేంద్రంలో కేసీఆర్ సేవాదళం మండలాధ్యక్షుడు బింగి రాజు,ప్లాస్టిక్ సంచులను ఇంటింటికి అందించారు.కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మన్ను ప్లాస్టిక్ బ్యాగులు కావాలని కోరగా వెంటనే స్పందించి ఇంటింటికి బ్యాగులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నక్క కార్తీక్,బొద్దుల వెంకటేశం,సబ్బు సాగర్,నక్క మల్లయ్య,సబ్బు,లచ్చయ్యలు ఉన్నారు.

## కంటి వెలుగు ఒక చక్కటి వరం

**- మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఒక చక్కటి వరమని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. గురువారం 9వ వార్డులోని రామచంద్ర మిషన్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె వార్డు కౌన్సెలర్ ఎరుకల కల్పన రమేష్‌తో కలిసి ప్రారంభించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంత చక్కటి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మునిసపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మెనేజర్ శివ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ జయరాజ్, వార్డు ప్రజలు, మెప్మా సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## ప్రజల కోసం నిరంతరం పాటుపడే తనను ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజల కోసం నిరంతరం పాటుపడే తనను ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ కోరారు. 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గతంలో చేసిన పోరాటాల ఫలితంగానే ఇప్పుడు చంద్రబాబు కాలనీలో సమస్యలన్ని పరిష్కారం అయ్యి, అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాను రామగుండం ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా తనకు సీనియారిటీ పరంగా, ఈ ప్రాంతంపై ఉన్న అవగాహన పరంగా అర్హత ఉందని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు రంగు రాయమల్లు, పయ్యావుల కొమురయ్య, పొన్నం సమ్మయ్య, పెండ్యాల కనకయ్య, పెండ్యాల ఓదెలు, బండా రాజయ్య, గంద్ర చిన్నయ్య, అన్నారపు సంపత్ రెడ్డి, సందవేని రాజయ్య, మొగిలి, ఓదెలు, అంజలి, ఇలవేణి రాజయ్య, బిట్లు రాజ్యలక్ష్మి, సురువు రాయమల్లు తదితరులున్నారు.




## కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో రెండవ రోజు కంటి వెలుగు శిబిరం


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో సిపి రెమా రాజేశ్వరీ ఆదేశాలతో కమీషనరేట్ సిపిఓ, ఎఆర్, వివిధ వింగ్స్, హోంగార్డ్స్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం రెండవ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా మొదటి రోజు 187 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, రెండవ రోజు 137 మందికి మొత్తం 324 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి కళ్ల అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, ఎఓ నాగమణి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ బ్రాంచి సిబ్బంది, సిపిఓ సిబ్బంది ఉన్నారు. రెండు రోజులు జరిగిన ఈ శిబిరాన్ని ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్ఐ శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు పర్యవేక్షించారు.

## పెద్దపల్లి బిఆర్ఎస్ టికెట్టు బీసీలకు కేటాయించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గంలో బీసీ జనాభా అధిక శాతం ఉన్నందున వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ నాయకునికి అసెంబ్లీ టికెట్టు కేటాయించాలని జూలపల్లి బిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ జెట్టి సతీష్ గురువారం ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడు కేశవరావును కలిసి బీసీ సామాజిక వర్గానికి చెందిన కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలని కోరారు. కేసీఆర్ సేవాదళం ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలు మనిషిగా నియోజకవర్గంలో స్థానం సంపాదిస్తున్న బలమైన పద్మశాలి కులానికి చెందిన బొద్దులకు సీటు కేటాయించాలన్నారు. వీరి వెంట బీసీ కులాల జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీమాన్,శ్రీనివాస్‌గౌడ్,సంపత్,శ్రీనివాస్,సాగర్‌లు ఉన్నారు.

## సీఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఇండ్లు,ఇళ్ల స్థలాలు పంపిణీ కోసం సీఐటియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో చలో హైదర బాద్ కార్యక్రమం గురు వారము వెళుతున్న సీఐటియు నాయకులను కాల్వశ్రీ రాంపూర్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఆదుపులో ఉన్న నాయకులు సీఐటియు, ఎస్ఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్,ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాక్షుడు రామగల్ల సురేష్,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, మండల కార్యదర్శి దొడ్ల రాజబాబు,మండల కోశాధికారి ఎండి గౌసుద్దీన్,మండల ఉపాధ్యక్షుడు చల్ల రాజయ్య తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని అదనపు కలెక్టర్‌లు చాహత బాజ్‌పాయి, రాజేశంలు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎంపీపీ స్పోర్ట్స్ మీట్ సెషన్ 2 ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవంకు ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు క్రీడా పోటీలను నిర్వహించిన జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్‌లు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించిన వారిలోని నైపుణ్యంను వెలికి తీస్తున్నారని, విద్యతో పాటు క్రీడల అభివృద్ధికి కృషిచేస్తున్న అరిగెల సోద రురులు అభినందనీయు లని తెలిపారు. జడ్పీటిసి, ఎంపిపిలు మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనడం సంతోషదాయ కమని, భవి ష్యత్‌లో విద్యార్థుల కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, ఎంపిడిఓ శశికళ,ఠాకూర్ పరీక్షల సహాయ కమీనర్ ఉదయ్‌బాబు, ఎంఈఓ మానుకుమార్, ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రాధాకృష్ణ చారి, ఉత్తమ ఉపాధ్యాయులు ధర్మపురి వెంకటేశ్వర్లు, అరిగెల శరత్ యాదవ్, క్రీడల అధికారి మధుసూదన్, పీటిజి ప్రిన్సిపాల్ సురేష్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**



మహమ్మారి హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కళాజాత బృందం పాటల రూపంలో అవగాహన కల్పించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాకారులు జన జాగృతి కళాబృందం చేత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసి ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ నాయక్, జిల్లా ఎయిడ్స్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, డిపిఎంఓ రమేష్, ఐసీటిసిల కౌన్సిలర్ సతీష్, ఎన్జీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలం బలగల శివారులో మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర -1 పాఠశాల, కళాశాలలో భట్టుపల్లి పీహెచ్‌సీ వైద్య బృందం వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షజాద్ అలీ హాష్మీ తెలిపారు. విద్యార్థులకు గత కొన్ని రోజులుగా జ్వరాలు రావడం, చికెన్‌ఫాక్స్ కేసులు ఉన్నట్లు పాఠశాల స్టాప్ నర్సు తెలుపడంతో ఆరోగ్యబృందం సందర్శించి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు రక్త పరీక్షలు, వైద్య పరీక్షులు నిర్వహించి మందులు అందజేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షులు నిర్వహించడంతో పాటు పాఠశాలలో బియ్య,ం కూరగాయలు, వంట గది ప్రాంతంలోని పరిశుభ్రతను తనిఖీ చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టుపల్లి పీహెచ్‌సీ స్టాప్ నర్స్ కళ్యాణి, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్ భారతి, మైనార్టీ పాఠశాల స్టాప్‌నర్సు ప్రిసిల్ల, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**

ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసులను శాంతియుత, సామరయ్య వాతావరణంలో పరిష్కరించుకోవాలని సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు చిన్నచిన్న సమస్యలు, కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పోలీసులు బాధ్యత తీసుకొని కక్షీదారులతో మాట్లాడి రాజీ మార్గమే రాజ మార్గమని కేసులు పరిష్కరించే దిశగా చేయాలని అన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -టీపీసీసీ కార్యదర్శి మర్సుకోల సరస్వతి

**జైనూర్,ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ కార్యదర్శి మర్సుకోల సరస్వతి అన్నారు. గురువారం మండలంలోని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హాత్ సే హాత్ జోడే కార్యక్రమం జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో టీపీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు షేక్ షేక్ ముఖీద్, మండల సీనియర్ నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా మార్లవాయి గ్రామంలో హైమన్ డార్ఫ్, కుమ్రం భీంల విగ్రహాలకు పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసి ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడే అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పార్టీ జెండా ఎగురవేసి మండల కేంద్రంలో తిరుగుతూ ప్రతీ ఒక్కరికి రాహుల్ గాంధీ యొక్క సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివారించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు మెస్రం ఇంద్రు, సీనియర్ నాయకుడు అయ్యుబ్ ఖాన్, మండల రైతు అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆత్రం బుజంగ్‌రావు, పట్టణ అధ్యక్ష/డు తుంరా కోటేశ్, యువజన నాయకుడు మందడే లింగు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,నోట్ బుక్స్, పెన్నుల పంపిణి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల కాగజ్‌నగర్‌లో గురువారం భారత జాగృతి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు, పీఆర్‌టియూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, గణిత ఉపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు జాడి దేవాజి మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయుడు పర్ష చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం పర్ష చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జన్మదినంద సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,నోట్ బుక్స్, పెన్నుల పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీధర్, శ్యామ్‌రావు, ఎస్.వేణు, మడావి జంగు, నవ్య, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## బాధితులకు సహాయం అందించడానికి కదిలిన గ్రామస్థులు

### -అందరికి ఆదర్శంగా నిలుస్తున్న రాళ్ళకన్నేపల్లి గ్రామస్థులు

**తిర్యాని,ప్రభాతవార్త:**



ఎవరైన ఆపదలో ఉంటే ప్రజాప్రతినిధులో,అధికారులో,ఆర్థికంగా ఎదిగిన వారో వారికి సహాయం అందించడం పరిపాటి కాని తిర్యాని మండలంలోని రాళ్ళకన్నేపల్లి గ్రామస్థులు అందరూ ప్రతి ఇంటికి తమకు ఉన్నంతలో సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.తిర్యాని మండలంలోని పంగిడిమాదర పంచాయితీలోని సల్పలగూడ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుంటుంబాలకు తమ వంతుగా ఏదైన సహాయం అందించాలని గ్రామస్థులందరూ సమావేశమై ప్రతి ఇంటి నుండి తమకు తోచిన విధంగా నిత్యవసర సరుకులు,బట్టలు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ మేరకు గురువారం గ్రామస్థులందరూ తాము సేకరించిన వస్తువులను తీసుకుని బాధిత కుటుంబాలను పరమార్శించి వారికి నిత్యవసర సరుకులను,బట్టలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా గ్రామ పటేళ్ళు కుడ్మెత జైవంత్‌రావు,దుర్వ మారుతి,సర్పంచ్ మడావి గుణవంత్‌రావు,రాయిసెంటర్ సర్‌మేడి కుర్సెంగ మోతిరాంలు మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రతి కుటుంబం నుండి బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగిందని ఇలా స్వచ్ఛంధగా గ్రామస్థులందరూ తమకు తోచిన విధంగా సహాయం అందించి మానవత్వం చాటుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోయం కట్టి,సిడాం అనంత్ రావు,కుర్సెంగ లక్ష్మణ్,కాత్లే యశ్వంత్‌రావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**తిర్యాని,ప్రభాతవార్త:**



తిర్యాని మండలంలోని మొర్రిగూడ కొత్తగూడ గ్రామానికి చెందిన వెల్మల రాజం (43) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తిర్యాని ఎస్సై చుంచు రమేష్ కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు రాజం మద్యానికి బానిసై తరుచూ మద్యం సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతుండేవాడని ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మద్యం సేవించవద్దని ఎంత చెప్పిన వినకుండా జులైగా తిరుగుతుండే వాడన్నారు.కాగా బుధవారం రాజం జొన్న చేనులో కాపలా ఉంటానని చెప్పి వెళ్ళిన రాజం ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని భార్య భీమక్క చేను వైపు వెళ్తుండగా దారి మధ్యలో రాజం పడిఉండడాన్ని గమనించిన భీమక్క హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.మృతుని భార్య భీమక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన టీయూడబ్ల్యూజే నేతలు

### -ఇండ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని వినతి

ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



నూతనంగా ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను గురువారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని ముఖ్యంగా పెండింగ్‌లో మగ్గుతున్న అమరులైన జర్నలిస్టుల నివాస స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని, మండల స్థాయిలో జిల్లా కేంద్రంలో నివాస స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు బేత రమేశ్, ప్రధాన కార్యదర్శి ఎల్ రాజు కోరారు. ఈవిషయంలో తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చరు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఏ అన్వర్, నాయకులు డీవీఆర్ ఆంజనేయులు, శంకర్ తేజ, నరేష్, రాజేశ్వరచారి, వసీం, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలు నశించాలి

### -ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు మహేష్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్య వ్యతిరేక విధానాలు నశించాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక శిశు మందిర పాఠశాలలో జరిగిన ఆదిలాబాద్ జిల్లా విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విద్య అంశాలు ఇంకా నెరవేర్చక పోవడం సిగ్గుచేటన్నారు. ఆదిలాబాద్‌కు రాష్ట్ర స్థాయి యూనివర్సిటీ లేక పోవడం ఇక్కడి ప్రతినిధుల వైఫల్యమన్నారు. ఈకార్యక్రమంలో విభాగ కన్వీనర్ మనోజ్, జిల్లా కన్వీనర్ కార్తీక్, పట్టణ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, ఏబీవీపీ కార్యకర్తలు మహేశ్, అక్షయ్, అభిలాష, పూర్వ కార్యకర్తలు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి, ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

## అంద క్రీడాకారునికి మిత్రుల సహాయం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

అంద క్రీడాకారుడు మల్లేపెల్లి సాగర్ బెల్లంపల్లి నుండి ఫిఫ్త్ ఎడిషన్ నగేష్ ట్రోపి అంద క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ తరుపున ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా ఆ క్రీడాకారుని చిన్నాన్న బబ్లూ బ్యాట్, ప్రయాణ ఖర్చులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, చాంద్ పాషా, పీ.ఈ.టి.సర్వర్ మియ, విజయ్ పీ.ఈ.టి పాల్గొన్నారు.



## నూతన డీఎస్పీని సత్కరించిన వైట్ యూత్ అధ్యక్షులు సాజిద్‌సిద్దికి

ఉట్నూర్, ప్రభాతవార్త:




ఉట్నూర్ డీఎస్పీగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ డి. నాగేం దర్‌ను ఉట్నూర్ క్యాంపు కార్యా లయంలో వైట్ యూత్ అధ్య క్షులు సాజిద్‌సిద్దికి మర్యాద పూర్వకంగా కలిశారు. అనం తరం శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా ఉట్నూర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా పోలీసు శాఖ నుంచి మంచి సేవలు అందిస్తామని తెలిపారు. మీ తరపున కూడా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన మాదిగ సంక్షేమ సంఘం నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుని గురువారం మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా ప్రతి సమస్యపై స్పందిస్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్‌ని కలిసిన వారిలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చందల రాజన్న, నాయకులు గాలిపెల్లి నాగన్న, మల్యాల మనోజ్, నక్కరాందాస్, బండారి అశోక్, లింగంపల్లి ప్రసన్నకుమార్, బొజ్జ, రాములు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి

### -50 మంది వృద్ధులకు చేయూత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులకు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ జె. కృష్ణమూర్తి, ఏఎస్సై గణపతి, సామాజిక కార్యక్రమాలోలన ముందుండి నడిపించే స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ చిందం దేవిదాస్‌ల ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు , పౌష్టికాహారాలతో కూడిన జావాను ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులకు కలవడం వారికి తన ద్వారా చిరు సాయం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై గణపతి, చిందం దేవిదాస్, అమీన్ పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన నాయకులు

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఎంద గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మండల ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ పరిశీలించారు. గురువారం వారు ఆ గ్రామానికి వెళ్లి కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించి వైద్యులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజల మేలుకోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆదిలాబాద్ వార్త



## క్రీడలతో స్నేహభావం ఏర్పడుతుంది...

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్

బేల, ప్రభాతవార్త:



గ్రామీణ క్రీడలతో స్నేహభావం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని దహేగావ్ గ్రామంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రికెట్ జట్లకు మొదటి బహుమతి ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత్ మనోహర్ తరపు నుంచి రూ.61వేలు, ఎంపీపీ వనిత గంభీర్ ఠాక్రే, జడ్పీటీసీ అక్షిత సతీష్ పవార్, స్థానిక సర్పంచ్ వారడే అంబుతాయి, విఠల్ తరపు నుంచి 2వ బహుమతి 31వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గంభీర్ ఠాక్రే, అడానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్, సతీష్ పవార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రమోద్‌రెడ్డి, జైనథ్, బేల మార్కెట్ కమిటీ చైర్మన్ గెడం సునీల్, సర్పంచులు ఇంద్రశేఖర్, వీపీఎస్ భూమన్న, మాజీ సర్పంచులు మస్కే తేజరావు, రూప్‌రావు, దీపక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో దోరల పాలన పోయి బహు జనుల రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బహు జన సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్, జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగుబాపులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో స్వాతంత్రం వచ్చి 70 ఎళ్లు గడుస్తున్నన బడుగు, బలహీన వర్గాలకు జరిగింది ఏమి లేదని, అగ్రవర్ణ రాజకీయ పార్టీలు బహుజనులను అణిచివేస్తూ రాజ్యాధికారాన్ని కొనసాగించడంతో పేదల జీవనస్థితి గతుల్లో మార్పు లేదన్నారు. రానున్న రోజుల్లో ఇతర రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా బీఎస్పీకి మద్దతు ఇవ్వాలని, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ య ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖానాపూర్ నియోజక వర్గంలో బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా ఇంద్రవెల్లిలో జరిగే యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో ఆపార్టీ జిల్లా కార్యదర్శి మీర్జా ఆరీప్ బేగ్, బోథ్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సృజన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపీపీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామంలో గ్రామ స్తుల ఆహ్వానం మేరకు ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర అధ్యా పకుల సంఘం ప్రధాన కార్యదర్శి బల రాం జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో మంచి క్రీడాకారుల వెలికి తీయడంలో తోడ్పడుతాయని , యువకులు వీటిని సద్వినియోగం చేసు కోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలలో జాతీయ స్థాయిలలో సెలెక్ట్ కావాలని అన్నారు. క్రీడలు స్నేహభావం పెంపొందిస్తూ మానసిక ఉల్లాసానికి ఎంత గానో ఉపయో గపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ రేనబాయి, ఉప సర్పంచ్ రాథోడ్ రేఖబాయి, జాదవ్ వసంత్, కారోబారి రామ్‌దాస్, జాదవ్ రూప్‌సింగ్ పాల్గొన్నారు.

# పోలీసులు విధి నిర్వహణలో విచక్షణ, విజ్ఞతతో పాటు మానవీయకోణంతో పని చేయాలి

- ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి

- వృత్తి నైపుణ్యం, శాస్త్రీయ పరిశోధనలో నిష్ణాతులు కావాలి

- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి



నస్పూర్, ప్రభాతవార్త: పోలీసులు విధి నిర్వహణలో విచక్షణ, విజ్ఞతతో పాటు మానవీయకోణంతో పని చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. గురువారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి అతిథి గృహంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సమావేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పోలీస్‌స్టేషన్ల వారీగా అక్కడి భౌగోళిక పరిస్థితులు, నేరాలు, పరిశ్రమలు, సంస్థలు, సమస్యలు, తదితర విషయాలు అడిగి తెలుసుకొని పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరికి రోల్ క్లారిటీ ఉండాలని, బాధతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజలకు చట్టపరిధిలో న్యాయం చేయాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని సబ్-ఇన్స్ పెక్టర్ పనితీరుపై ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు ఆధారపడి ఉంటాయని, పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ పని పట్ల నిబద్ధత, బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం పనికి రాదని, సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యతతో కూడిన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సిసి కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్, నేను సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజలు వారి ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా వారిని భాగస్వాములను చేయాలని, సిసి కెమెరాల పనితీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు, నాఖా బందీలు, ఏరియా డామినేషన్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని, నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జాబ్ మేళాలు, మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలన్నారు. మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలం దివడం, నేరాలు జరగకుండా ముందస్తు కట్టడి, సంఘ విద్రోహ శక్తులు అదుపుకు ముందస్తు చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందేలా పని చేసి తమ పోలీస్ స్టేషన్‌ను ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా నిలపడానికి కృషి చేయాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ బాల్ రాజు, బెల్లంపల్లి ఏఆర్ఏసీపీ మల్లికార్జున్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ బాబు రావు, ఐటీ సెల్ ఇన్స్ పెక్టర్ కర్ణాకర్, మంచిర్యాల జోన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్ పెక్టర్లు, సిసి శ్రవణ్ కుమార్, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## కంటివెలుగు సిబ్బందిని సన్మానించిన చిర్రకుంట సర్పంచ్ కొమురయ్య

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో గత ఐదు రోజులుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య సిబ్బందిని ఈరోజు ఆఖరి రోజు కావడం వలన చిర్రకుంట గ్రామ సర్పంచ్ కొమురయ్య సన్మానించడం జరిగింది. వైద్యులు డా.శివ ప్రతాప్, డా॥పద్మశ్రీ, కె.గంగాధర్, సిహెచ్ఓ శంకర్ బాబు, నేత్ర వైద్య సహాయకులు అనుప, డిఈఓ శిరీస, గ్రామ సెక్రటరీ కవిత, ఎఎన్ఎమ్ కుమారస్వామి, మౌలానా, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలను శాలువాలతో సన్మానించడం జరిగింది.

## పాత చీరల లేక క్వాటర్ పర్మినెంట్ లెటర్ల

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలో సింగరేణి ఏర్పడిన తర్వాత కార్మికుల నివాసం కోసం సంగరేణి సంస్థ ఏర్పాటు చేసిన క్వాటర్లు నేడు కబ్జాల పాలు అవుతున్నాయి. సుమారు 50-60 సంవత్సరాల క్రితం నిర్మించిన క్వాటర్లు మరమ్మతులు లేక పోవడం వలన శిధిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతులు చేయకపోవడం వలన కార్మికులు ఎవరు కూడా ఆ క్వార్టర్లను పెట్టుకోవడం లేదు అదే అదనుగా భావించిన కబ్జాదారులు వాటిని ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పరచుకుంటున్నారుగాని సింగరేణి అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు తాత్కాలింగా కరెంటు మంచినీటి సరఫరా నిలుపుదల చేసినా కానీ మరల వాటిని పునరుద్దించుకొని కోటర్లను ఏదేచ్ఛగా వాడుకోవడం జరుగుతుంది. ఇక్కడ ఇంకో విషయం ఏమిటంటే స్థానికంగా నివాసం ఉంటున్న వారే ఒకటికి రెండు చొప్పున చీరలు కట్టి కబ్జా చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. సింగరేణి సంస్థ కరెంట్ బిల్లు మంచినీటి బిల్లు కింద లక్షల రూపాయలు వృధా అవుతున్నా కానీ ఈ కబ్జాదారుల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సింగరేణి సంస్థలో పనిచేసి గోల్డెన్ సెకండ్ అనే ఒక ఒప్పందం ద్వారా రిటైర్డ్ అయిన కార్మికుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉందని డబ్బులు లేక సొంత ఇల్లు లేక బ్రతకడం కష్టంగా ఉందని రిటైర్డ్ కార్మికులకు ఆ క్వాటర్లను కేటాయిస్తే సింగరేణి సంస్థకు రుణపడి ఉంటామని గోల్డెన్ సెకండ్ ద్వారా పదవి విరమణ పొందిన కార్మికులు అంటున్నారు.

## బిజెపి బెల్లంపల్లి పట్టన ప్రధాన కార్యదర్శుల నియామకం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శులుగా గడ్డం నరేష్, కనకం విజయ్‌లు నియామకం అయ్యారు. గురువారం రోజున బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశం గర్వించేలా గొప్పగా ఎదగాలి

-విశ్రాంత ఆర్మీ కల్నల్, ఛాన్సలర్ వి.ఆర్.కె ప్రసాద్



మంచిర్యాల, ప్రభాతవార్త: పాఠశాల స్థాయిలోని విద్యార్థులు జీవిత లక్ష్యాలు ఏర్పరుచుకొని పట్టుదల, నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశం గర్వించదగ్గ గొప్ప పౌరులుగా ఎదగాలని ఇండియన్ ఆర్మీ విశ్రాంత కల్నల్, ఇక్ఫాయ్ యూనివర్సిటీ ఛాన్సలర్ పాఠశాల పూర్వ విద్యార్థి డా॥ వి.ఆర్.కె. ప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు. 1964లో జెడ్.పి.బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్.ఎస్.సి చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకున్న నాటి అపూర్వ విద్యార్థి మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా తనకు జీవితాన్ని ఇచ్చిన నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా విచ్చేసి విద్యార్థులతో ముచ్చటించారు. దేశభక్తి, పౌరుల బాధ్యత, విలువలు కలిగి ఉండాలని సూచించారు. తన జ్ఞాపకాలను గురువులు చెప్పిన పాఠాల్ని గుర్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను భారత సైన్యంలో ఉన్నత అధికారిగా, చాన్సలర్‌గా ఎదగడానికి నా పాఠశాల అని గర్వంగా చెబుతాన్నాని అన్నాడు. ఈ పాఠశాల నా జీవితానికి స్ఫూర్తి అన్నాడు. ఎన్నో పుస్తకాలు రాయటానికి నేను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల నాకు ఎంతో ప్రేరణ ఇచ్చిందని అన్నారు. తన భావి జీవితామంతా దేశం కోసమే, సమాజ శ్రేయస్సుకు కేటాయిస్తానన్నారు. తాను రాసిన "జీవితం ఒక పాఠశాల" అనే పుస్తకాన్ని పాఠశాలకు, ఈ కార్యక్రమ రూపకర్త గుండేటి యోగేశ్వర్‌కు బహూకరించారు. ఎంత గొప్పగా ఎదిగినా అమ్మ నాన్నలను, గురువులను చదువుకున్న బడిని పొంత ఊరును మర్చిపోకూడదని చెప్పారు. అనంతరం పాఠశాల ఇంఛార్జి హెచ్.ఎం ఆసూరి వేణు గోపాల్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వర్మ, గోలి మనోహర్, నాగరాజు, చారి, స్వామి, రాజమౌళి, సునీతాదేవి, రంగరాణి, భాగ్యలక్ష్మి, నీల్ కమల్ విద్యార్థులు స్వయంగా చేసిన రంగు కాగితాలతో చేసిన పుష్పాలను అందించి అభినందనగా వ్యక్తం చేశారు. పిల్లలతో సరదాగా సెల్ఫీలు, గ్రూప్ ఫోటోలు దిగి సందడి చేశారు.

## అర్హులైన మైనార్టీలు అందరికి రుణాలు ఇవ్వాలి

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండలంలో అర్హులైన మైనారిటీలు అందరికి రుణాలు ఇవ్వాలని మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫసీఉల్లా అన్నారు. ఆర్థికంగా వెనకబడ్డ మైనారిటీలు మైనారిటీ కార్పొరేషన్‌కు దాదావు 100 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం ఇద్దరికే రుణాలు మంజూరు చేయడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. మాటల్లో తప్ప చేతల్లో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న పేద కుటుంబాల అందరికి రుణాలు ఇవ్వాలి. మైనారిటీల పట్ల ఆ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే దళిత బంధులాగా మైనారిటీ బంధు ప్రకటించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగ భద్రత కల్పించేలా చూడాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో కాంట్రాక్ట్, ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే ఇబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావుకు తన నివాసంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ఉపాధ్యా, అధ్యాపకుల సర్వీస్‌లను క్రమబద్దీకరించాలన్నారు.దీనికి స్పందించిన జడ్పిటిసి సమస్యల పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కళాశాల పాఠశాల పార్ట్‌టైమ్ అసోసియేషన్ సభ్యులు సంతోష్, ధర్మయ్య, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ పోరాట ఫలితమే వేతాల పెంపు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం విజయోత్సవం సభ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటియూ చేసిన అనేక పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను 1000 నుండి 3 వేలకు పెంచిందని సీఐటియూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమూర్తి అన్నారు. వేతనాల పెంపు జీఓను గత సంవత్సరం మార్చి 15న అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన నాటి నుండి అమలు చేస్తూ ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కోరారు. ఈనెల 15వ తేదీన హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటి సమావేశం ఉన్నందున ఇట్టి సమావేశానికి మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ మండల కన్వీనర్ గోరంట్ల వసంత్, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఆలం పూలబాయి, బాయక్క, శారద, సీడం,నిర్మల,గావువే రమాదేవి, పద్మ బోరెం సాలక్క పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు నీట్ పరీక్షల్లో 8,9వ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పరీక్షలో 9వ తరగతికి చెందిన దైవ కృప, హరిణిలు ప్రథమ, అభిషేక్, ద్వితీయ, హస్సిక తృతీయ, 8వ తరగతిలో రచన ప్రథమ, మనిస్విని ద్వితీయ, రుచిత తృతీయ బహుమతులు సాధించారు. కాగా వీరికి మనోహరి ఆస్పత్రి వైద్యులు ముక్క ఇంద్రనీల్, గీత ఇంద్రనీల్‌లు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులకు సలహాలు, సూచనలిచి ,నీటి యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపలి ్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, నీట్ అధ్యాపకుడు తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొత్త సురేష్-స్వరూప దంపతులు శుద్ధ జలయంత్రంను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు భూపతి మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాలలో 7వందలకు పైగా విద్యార్థులు విద్య నభ్యసిస్తుం డగా, ఈ పాఠశాలకు తాగునీటి ఇబ్బంది ఉందని తెలియడంతో కొత్త సురేష్ దంపతులు రూ. 2లక్షలతో విలువ గల వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం కొత్త సురేష్ దంప తులను పాఠశాల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్త సునీల్, సుధీర్, భారతి, సిరిసిల్లా ఎస్సై అల్లం రమేష్, గంటేడి రాజేష్, రిటైర్డ్ పీడీ గంగాధర్‌లత పాటూ పాఠశాల ఉపాధ్యాయులు కటుకోజ్వల మనోహరాచారి, కృష్ణమోహన్, మోహన్‌ప్రసాద్, లక్ష్మీనారాయణ, నాగరాజు, సంతోష్‌రెడ్డి, కృష్ణమోహన్, జావిద్, శివప్రసాద్, క్రిష్టయ్య, మోహనమ్మ, అరుణ, సుమలత, సుజాత, గంగలక్ష్మీ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న

జగిత్యాల,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన మమత-కీ.శే.శ్రీనివాస్ కనిష్ట పుత్రిక ప్రణవి వివాహం చేస్తున్నందున ఆ కుటుంబానికి ఆర్థికంగా రూ.10 వేలు గురువారం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ అందించారు.అలాగే గీతా సిల్క్ హౌజ్ అధినేత కీ.శే కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీరను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్,జోగ మల్లేషం,మాచర్ల శంకర్,అలుస దయాకర్,బోగ రాజేశం,సామాల నటశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా

## అలిశెట్టి ఈశ్వరయ్య నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో బిసి ముఖ్య నాయకుల సమావేశం ఆర్.కృష్ణయ్య ఎంపి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో జగిత్యాల పట్టణానికి చెందిన కులస్తుడు అలిశెట్టి ఈశ్వర్య బిసి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు గాను అలిశెట్టి ఈశ్వరయ్యను జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియ మించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ,బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్ సూచనల మేరకు అలిశెట్టి ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ వీరిని నియమించడం జరిగింది.వీరి నియామకం తేది.2023 ఫిబ్రవరీ 09 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలియజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో పలు కాలనీల్లో ఈజీఎస్ కింద రూ. 70లక్షలతో సీసీరోడ్లు మంజూరీ కాగా, వాటి నిర్మాణ పనులకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి భూమిపూజ గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూన సులోచనశ్రీనివాస్, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, ఊట్‌పల్లి సర్పంచ్ గజ్జెల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకర్, ఏజీబీ మహేందర్, నాయకులు మహేందర్, రామకృష్ణ, గంగారెడ్డి, జనార్ధన్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల నిరసన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతన బకాయిలు, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలని కోరుతూ రెండు రోజుల నుండి మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పనులకు హాజరవుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల సోమవారం నుండి పోరాటాలను ఉదృతం చేస్తామని మున్సిపల్ కార్మికులు పిలుపునిచ్చారు.

# నిర్మల్ వార్త

## బెల్లంపల్లిలో గడప డగపకు కాంగ్రెస్ పాదయాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం హాత్ సే హాత్ జోడో యాత్ర గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి,టిపిసిసి పిలుపు మెరకు ఎఐసిసి సభ్యులు మాజీ మంత్రి గడ్డం వినోద్ ఆదేశాల మేరకు గురువారం 4వ రోజున భారత్ జోడో యాత్రకు అనుసంధానంగా పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్ అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పట్టణంలోని 5వ వార్డు నెంబర్ 2ఇంక్లైన్‌లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు వివరిస్తూ ముందుకుసాగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీల్లో చాలా మందికి పింఛన్లు రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేదని అక్కడున్న ప్రజలు వాపోయారని అలాగే నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, గ్యాస్ పేద ప్రజలకు భారంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే తప్ప ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు రాలేదని నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ సమస్యలు పరిష్కరించాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలందరు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ చిలుముల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్ విజయతిరుమల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నయీమ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, డిసిపి సభ్యులు ముచ్చర్ల మల్లయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లారపు చిన్నరాజం, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి రొడ్డ శారద, ఎన్ఎస్‌యుఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన కల్పించాలి

-కంటి వెలుగు క్వాలిటీ అధికారిణి డాక్టర్ ఝాన్సీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు సెంటర్లలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని కంటి వెలుగు జగిత్యాల జిల్లా నాణ్యత అధికారిణి డాక్టర్ ఝాన్సీ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగుకు ప్రజలు వచ్చేందుకు ఆర్‌పీ, ఆశా వర్కర్లు ఇండ్లలోకి వెళ్లి వారికి కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని, సెంటర్‌లకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు సమీనా, ఖుదూసియా తబస్సుమ్, సూపర్‌వైజర్ ధనుంజయ్, ఎంఎల్‌ఎల్‌పీలు ఎస్.సంగీత, బుజ్జమ్మ, రమాదేవి, నాగిరెడ్డి నిఖిత, డీఈఓ బత్తుల స్రవంతి, ఆశావర్కర్స్ అన్నపూర్ణ, శారధ, జ్యోతి, అంగన్‌వాడీ హిమగిరి, రాజమణి, మున్సిపల్ సిబ్బంది వేణు, ఆర్‌పీ వనిత పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మహాశివరాత్రి జాతరను సక్సెస్ చేద్దాం

మొదటి పేజీ తరువాయి...




దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో జరిగే మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో ఎక్కడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్ల కోసం ఉద్దేశించిన యాక్షన్ ప్లాన్ అమలవుతుందని జిల్లా కలెక్టర్ చెఆప్పరు. కార్యచరణ ప్రణాళిక, క్షేత్రస్థాయిలో అమలు ఏమైనా గ్యాప్‌లు ఉంటే సరిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి జాతరలో కంట్రోల్ రూమ్ కీలకంగా ఉండనున్న దృష్ట్యా కంట్రోల్ రూంను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు వల్ల ఫిర్యాదులపై సత్వరమే సంబంధిత శాఖలను అప్రమత్తం చేసి సమస్యలకు పరిష్కారం చూపే వీలుంటుందన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు తమ శాఖకు సంబంధించిన బాధ్యుల వివరాలను వెంటనే ఆలయ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు సహకారం అందించేందుకు, గైడెన్స్ ఇచ్చేందుకు వీలుగా 'మే ఐ హెల్ప్ యు' సెంటర్లను సరిపడా ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమశాఖల విభాగాల అధికారులు ఈ కేంద్రాల కోసం సరిపడా మ్యాన్ పవర్ సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సెంటర్లకు జిల్లా సంక్షేమ అధికారి పర్యవేక్షణ బాధ్యతలను చూడాలన్నారు. మహాశివరాత్రి జరిగే వేములవాడ పట్టణంలో సానిటేషన్‌ను పకడ్బందీగా చేపట్టేందుకు పట్టణాన్ని జోన్లుగా విభజించుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జాతర జరిగే 3 రోజులు మూడు షిఫ్టులలో 24 గంటలు పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరిగేలా చూడాలన్నారు. ప్రతి జోన్‌కు పారిశుధ్య సిబ్బంది, ట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణ అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. పారిశుధ్య పర్యవేక్షణను జిల్లా పంచాయతీ అధికారికి అప్పగిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. మహాశివరాత్రి జాతరలో పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు గైడెన్స్ కోసం సైనేజ్‌లు సరిపడా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణానికి వచ్చే ముఖ్య ప్రధాన రహదారుల వెంబడి అవసరమైన చోట టెంపుల్ అథారిటీలను సంప్రదించి ఆర్‌అండ్‌బి అధికారులు సైనేజులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో జాతరకు వచ్చే భక్తులను గైడ్ చేసేలా ముఖ్య కూడళ్ళ, ప్రదేశాలలో శాశ్వత ప్రాతిపదికన రేడియం స్టిక్కర్సుతో కూడిన సైనేజీలను మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే టెంపుల్ పరిసరాలలో సైనేజీలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన వర్కులు ఏమైనా పెండింగ్ ఉంటే ఈ నెల 15వ తేదీలోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా భక్తులకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు వీలుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూడు షిఫ్టులలో సిబ్బంది పనిచేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరాలలో డ్యూటీలో ఉన్న సిబ ్బందిని డిస్టర్బ్ చేయకుండా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు వైద్య సేవలు అందిచేందుకు వీలుగా సిద్ధం చేస్తున్న బస్తీ దవాఖానను శివరాత్రికి ముందే ప్రారంభించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఆలయ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన అన్ని రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేములవాడ పట్టణం నుంచి బోయినపల్లి వెళ్లే మార్గంలో ప్యాచ్ వర్క్ ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే ఆ పనులు పూర్తి చేయాలన్నారు. నాంపల్లి గుట్టపైన స్టెప్ వెల్స్ క్వాలిటీని మెరుగుపరిచి వాడుకలోకి తేవాలని జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలు, బస్టాండ్ వద్ద భక్తుల సౌకర్యార్థం మంచి తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను నేడు జాతర సందర్భంగా తిరిగి వినియోగంలోకి తేవాలని ఆలయ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ శివరాత్రి జాతరకు జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా అదనంగా పోలీసు పర్సనల్స్‌ను తెచ్చి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ట్రాఫిక్, పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ట్రాఫిక్, పార్కింగ్, క్యూలైన్, ధర్మగుండం, కంట్రోల్ రూమ్, బ్యారికేడింగ్ మేనేజ్మెంట్‌ను పకడ్బందీగా చేస్తామని చెప్పారు. గతంకంటే అధికంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా నేత్రాలతో జాతరను పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ వేములవాడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర సమస్త సమాచారం లభించేలా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా త్వరలోనే యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు, సెస్ ఎండీ రామకృష్ణ, డిపివో రవీందర్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ విద్యార్థులకు సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ పెద్ద కల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ 2, 3, 4 సర్వీస్ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు గ్రూప్స్ కింద ఉన్న ఖాళీ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు వీలుగా మన జిల్లాలో నిరుద్యోగ యువతకు ఫిబ్రవరి 29 నుంచి మే 8 వరకు గ్రూప్స్ కోసం నాణ్యమైన శిక్షనను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించుకున్నామని, ఇప్పటి వరకు 69 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, మరో 31 మందికి సైతం అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సమయం చాలా విలువైందని, ఈ సమయాన్ని చాకచక్యంగా వినియోగించుకోవడంపై భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, సమయాన్ని సద్వినియోం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, కెప్లెన్ ఆర్.సంజీవ్, బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్‌సి అభివృద్ధి శాఖ అధికారి నాగలేశ్వర్, కోచింగ్ శిక్షకులు సదానందం, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** రెసిడెన్షియల్ విద్యా సంస్థల సూపర్ వైజర్స్, కేర్ టేకర్స్, హాస్టల్ వార్డెన్స్, హాస్టల్ అటాచ్ వైద్య సిబ్బందికి విద్యార్థులకు వచ్చే అనారోగ్య సమస్యల నివారణ, వ్యక్తిగత పరిశ్శుభత, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య, పౌష్టికాహారంపై రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.ప్రమోద్ కుమార్ హాజరై శిక్షణ ప్రారభించారు. ఈ శిక్షణతోపాటు బాలికల ప్రాముఖ్యత, లింగ వివక్షత, గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం 1994పనై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి రంగారెడ్డి, మైనారిటీ సంక్షేమాధికారి మీరాజ్, ఎఎస్‌డబ్ల్యూఓ విజయపాల్ రెడ్డి, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ మహేందర్, ప్రిన్సిపాల్ వై.సుజాత పాల్గొనగా, ఫెసిలిటేటర్‌లుగా దోరకమ్మ, ఎస్.వెంకటేశ్వర్లు, మధుసూదన్, రాజేశ్వరీ దేవి తదితరులున్నారు.

# నేషనల్ లెవెల్ సాఫ్ట్ బేస్ బాల్‌లో విజయం సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు

**- అభినందించిన జిల్లా ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు మహారాష్ట్రలోని శివాజీ మహారాజ్ స్టేడియంలో ఈనెల 3వ తేది నుండి 5వ తేది వరకు జరిగిన సాఫ్ట్ బేస్ నేషనల్ క్రీడల పోటీలలో గర్ల్స్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులు పెద్ది దీక్షిత,బట్టు వేద,వంన్షిక,బాయ్స్ విభాగంలో 9వ తరగతి విద్యార్థి వంగపల్లి భానుతేజ,ఏడవ తరగతికి చెందిన సమీర్‌లు పాల్గొన్నారు.గర్ల్స్ విభాగంలో రజక పథకం,బాయ్స్ విభాగంలో బ్రాన్స్ పథకాలు,మెరిట్ సర్టిఫికేట్లు పొందారు.గురువారం జగిత్యాల ఎస్పీ ఆగ్గడి భాస్కర్,జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా చేతుల మీదుగా ఈ పథకాలను విద్యార్దులకు అందజేశారు.శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ ఈ సందర్భంగా విద్యార్థులను అబినందించి నేషనల్ లెవెల్‌లో పథకాలు సాధించడం హర్షినీయదగ్గ విషయమని నేషనల్ లెవెల్ వరకు వెళ్లి గెలిచి రావడం గర్వకారణంగా ఉందని కొనియాడారు.ఈ పథకాలు సాధించిన విద్యార్థులను ఆర్ఐ రాజు,కోఆర్డీనేటర్ శివ కోటేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.పాఠశాల డీన్ వంశీకృష్ణ,సిబిఆర్ ఇంచార్జీ గంగాధర్,టెన్త్ ఇంచార్జీ రాజేంధర్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

# రెడ్‌క్రాస్ సొసైటీలో చేరడం ఒక సామాజిక బాధ్యత

**- జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా**




**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో చేరడం ఒక సామాజిక బాధ్యత అని, రక్తదానం మహాదానం అంటూ విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తరగతి గదిలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా తెలిపారు. పిఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పిఆర్టీయు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజికపరంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో చేయాల్సిన కృషి, అంశాలపై వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో అన్ని వర్గాల వారిని చేర్చడంలో ఉపాధ్యాయ వర్గాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పుప్పాల శ్రీధర్, రెడ్ ( కాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు శ్రీనివాస్, పిఆర్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 33 రైల్వే గేటు వద్ద ఆర్‌యుబి సమస్య కోసం

# బిటి రోడ్డు వేసి కల్వర్టు నిర్మిస్తాం

**- డిఈ రామారావు**

**ఓదెల, ప్రభాత వార్త** ఓదెల మండలం హరిపురం గ్రామంలో ఉన్నటువంటి 33 రైల్వే గేట్ వద్ద జరుగుతున్నటువంటి ఆర్‌యుబి సమస్య కోసం గురువారం సీనియర్ కార్డిన్షన్ డిఈ రామరావు వచ్చి ఇప్పుడు ఉన్న ఆర్‌యుబి పక్కన బిటి రోడ్డు వేస్తాం అని చెప్పి అలాగే ఇప్పుడు ఉన్న కల్వర్టు లు కాక ఆదానంగా మరొకటి నిర్మిస్తాం అని తెలిపారు. అలాగే సర్పంచ్ గుండేటి మధు యాదవ్ మాట్లాడుతూ.... పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తెలుపగా వారు ప్రత్యేకించి చొరవ తీసుకుని రైల్వే అధికారులతో పలుమార్లు సమస్య నిర్వహించి రైల్వే అధికారులను ఒప్పించిన ఎమ్మెల్యే, సర్పంచ్ మధు యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈ గుప్తా మాజీ సర్పంచ్ కర్ర మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మారబోయిన సాయిలు, పలితం గట్టయ్య, ఈల లక్ష్మయ్య, గుండేటి అరవింద్, మకోటి ఓదెలు, కాసరపు మహేష్, గుండేటి మహేందర్, శివశంకర్, తుమ్మల కొండయ్య, అమ్ముల మల్లయ్య, గంధం ప్రవీణ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

